# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 17, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## గట్టు మల్లిఖార్జున ఆలయాన్ని సందర్శించిన సిపి



16లో..

# మండుతున్న.. ఎండలు



2లో..

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

అధిక విద్యుత్ వినియోగం

శీతల పానియాలకు డిమాండ్

**జనగామ, ప్రభాతవార్త ప్రతినిధి :** వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మాసంలో ఎప్పుడూ ఈ రకమైన పగటి ఉష్ణోగ్రతలు చూడలేదంటున్నారు జనం. సహజంగా మహాశివ పర్వదినం ముగిసిన తరువాత క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం మాత్రం వారం రోజులు ముందుగానే ఎండలు భగ్గుమంటున్నాయి. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగడంతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులే దీనికి కారణమంటున్నారు. ముున్ముందు ఎండలు ఎలా ఉంటాయోనని ఇప్పటి నుండే ఆందోళన చెందుతున్నారు.

# రేవంత్ పాదయాత్రతో కాంగ్రెస్ పుంజుకుంటుందా!

**రఘునాథపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటోందా అంటే అవుననే అంటున్నాయి ఆ పార్టీవర్గాలు, ఇటీవల ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా జోడోయాత్ర చేపట్టి పార్టీ కార్యకర్తలు, నాయకులలో జోష్‌నింపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్‌జోడో యాత్రను సమ్మక్క సారలమ్మ పోరాట వీరుల గడ్డ అయిన ఉమ్మడి వరంగల్ నుంచి చేపట్టారు. రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్రతో పార్టీపై ప్రజల్లో చాలా నమ్మకం పెరుగుతోంది. ఇట్టి యాత్రలో రైతు రచ్చబండ కార్యక్రమాలు, వరంగల్ రైతు డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుంది.

గెలుపుపై చిగురిస్తున్న ఆశలు

కార్యకర్తలలో ఆత్మవిశ్వాసం పెరిగేనా

నేడు నియోజకవర్గంలో రేవంత్ జోడోయాత్ర

2లో..

## తల్లీ మీకు డబుల్ బెడ్‌రూం ఇల్లు వచ్చిందా...

తొమ్మిది ఏళ్లలో ఇచ్చిన కరెంట్‌కు ఏసిడీ పేరుతో వసూళ్లు

ఎమ్మెల్యే అరూరి ఉద్యోగం ఉడగొడితే మీ పిల్లలకు కొలువులు వస్తాయి

మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు...

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల

వేయలేదని కార్యకర్తలు నిరాశ

ఐనవోలు, పెరుమాండ్లగూడెం, పంతిని గ్రామాల్లో పాదయాత్ర

అత్యుత్సాహం చూపిన బౌన్సరు...



9లో..

**ఐనవోలు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

మీకు డబుల్ బెడ్ రూం ఇళ్లు వచ్చిందా తల్లి అని టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి ఐనవోలు 1వ వార్డు మెంబర్ తాళ్లపెల్లి లలిత ఇంటికి వెళ్లి ఆమెను పలకరించి తమకు కాంగ్రెస్ పార్టీ నుండి సాయం అందిస్తామని చెప్పారు.

# నకిలీ డ్రామా

ఫేక్ ఆడియోలతో హల్‌చల్

నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకుల డిమాండ్

ఎంపిపిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి

అంటిముట్టనట్లుగా అధికార పార్టీ నాయకులు

2లో..

**వరంగల్ ప్రభాతవార్తప్రతినిధి:** ఆది నుంచి నేటి వరకు చెన్నారావుపేట ఎంపిపి పలుమార్లు వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ఏకంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విలేకరులపై చేసిన కల్పిత వాఖ్యలను మండల ప్రజలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. పత్రికలలో కథనాల పట్ల సంజాయిషి ఇచ్చుకోవాల్సిన ఎంపిపి వ్యక్తిగతంగా దూషణలకు శ్రీకారం చుట్టారు.

## అమ్మో ఎంపిపి

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:** ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది. గ్రామంలో త్రాగునీటి వసతి, అంతర్గత రోడ్లు, వీధి దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరి చేసింది. వీటిని ఆసరాగా చేసుకొని ప్రజల కోసం, ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని మరిచి తమ సంక్షేమం కోసం అడ్డదారిలో ప్రయత్నిస్తున్నారు.

ఇటుకలోడు పంపిస్తేనే విద్యుత్ దీపాలు

పైసలివ్వనందుకు అందకారంలో తండావాసులు

సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న ఎంపిపి కమీషన్ల కక్కుర్తి

2లో..



# ఎర్రబెల్లి దయాకర్‌రావు భూకబ్జాకోరు..



8లో..

వైఎస్సార్‌సిపి అధ్యక్షురాలు షర్మిల

**మహబూబాబాద్ ప్రతినిధి,పభాతవార్త:**

మంత్రి ఎబ్రెల్లి దయాకర్‌రావు భూకబ్జాకోరు అని భూమి కనిపిస్తే పాగా వేస్తాడని చుట్టూ ప్రక్కల భూమి కనిపిస్తే లాక్కోవడమే ఈయన పని అని వైఎస్సార్‌సిపి అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో గురువారం ప్రజా ప్రస్థావన సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. దారిలో వస్తున్న క్రమంలో ఒ పెద్దాయనను ఇక్కడి ఎమ్మెల్యే పరిస్థితి ఎంటని ప్రశ్నించగా పెరుకు మాత్రమే దయాకర్‌రావు అని కాస్త అయిన దయలేనివాడు అని అన్నాడు.దయాకర్‌రావు ఒక క్రూరమనస్థత్వం కలవాడని అన్నారు. ఇలా కనబడ్డ భూమిని లాక్కొంటూ ఇప్పటిదాకా 500ఎకరాలు పోగుచేశాడని తెలిపారన్నారు.

# నకిలీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి..)

వార్త దినపత్రిక పాత్రికేయుడితో మాట్లాడినట్లుగా నకిలీ విలేకరిని సృష్టించి ఫోన్లో మాట్లాడిన తీరు తన యొక్క ఉన్నత ఎంపిపి పదవిని దిగజార్చేలా కనిపిస్తుంది. ఫోన్లలోనే బెదిరించడమే కాకుండా దానిని వంక చూపుతూ తప్పుగా ప్రచురించడం జరిగిందని క్షమించాలని చేసిన మాటలు ఆయన యొక్క దౌర్జన్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అంతటితో ఆగక నకిలీ ఆడియోలను అన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి మరోసారి విలేకరుల యొక్క స్వేచ్ఛకు భంగం కలిగించారు.

**ఎంపిపి తీరు పట్ల పలువురి అసహనం....**

కాగా ఓ గ్రామ పంచాయతీ సర్పంచ్ ద్వారా ముడుపుల వ్యవహారంతో పాటు మండలంలో పెన్షన్లు, పంచాయతీలు, వెంచర్ల వంటి అనేక విషయాల్లో ఎంపిపి నిర్వహించిన పాత్ర పట్ల మండల ప్రజలు భగ్గుమంటున్నారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంతో మండలంలోని కొంత అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులే ఆ కథనాన్ని సమర్థిస్తూ ఎంపిపి పట్ల విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేగాక నకిలీ ఆడియోలు పోస్టు చేయడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నారు.

**ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి-బానోతు ప్రేమ్‌నాయక్...**



అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాక నకిలీ ఆడియోలు సృష్టించిన ఎంపిపి బాదావత్ విజేందర్‌పై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకుడు బానోతు ప్రేమ్‌నాయక్ మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఎంపిపి చేసిన పోస్టులను తీవ్రంగా ఖండించారు. గిరిజన తండాలను అభివృద్ధి చేయాల్సిన ఎంపిపి ఇలా డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంలో భాగస్వాములైన నకిలీ విలేకరి, నకిలి ఆడియోలపై పోలీసులు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రేమ్‌నాయక్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు



**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర స్దాయి ఉన్నత అదికారులతో కలిసి కంటి వెలుగు,రెండు పడక గదుల నిర్మాణాలు, పోడు రభూములు, 58,59,76,118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవల్సిన క్రమబద్ధీకరణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్పరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.... జిల్లాలోకంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని శిబిరాల వద్ద అవసరమైన చల్లని నీరు, ఓఆర్ఎస్ ఫ్యాకెట్లు అందుబాటులో ఉంచడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలకు కంటి వెలుగు ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, వాటిని సదరు లబ్దిదారులకు అందించిన తర్వాత లబ్దిదారుని ఫోటో వెబ్ సదరు లబ్దిదారులకు అందించిన తర్వాత లబ్దిదారుని ఫోటో వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42వేల 432 పడక గదుల ఇండ్ల లబ్దిదారులకేటాయింపు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎస్ అన్నారు. ప్రభుత్వం అందించిన ప్రోఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధికారులు వారి దగ్గర ఉన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేయాలని సీఎస్ తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ ఫిబ్రవరి నెలాఖరు నుంచి చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించాలని , ఆ మేరకు జిల్లా స్దాయికమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఆమోదించిన ధరఖాస్తుల్లో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పోలీగాన్ చెక్‌చేసి సరిగ్గా ఉన్న ధరఖాస్తులు వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణ పంపాలని సీఎస్ అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో మొక్కలు నాటే స్దలాల గుర్తింపు,రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, వేసవి దృష్టిలో మొక్కల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవో 58ప్రకారం ఆమోదించిన ధరఖాస్తుదారులు పట్టాలను స్దానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పెండింగ్ ధరఖాస్తుల దృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికెషన్ 100శాతం పూర్తి కావాలన్నారు. ఈ వీడియో కాన్పరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... కంటి వెలుగు ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జీవో 59క్రింద 301మంది ధరఖాస్తులదారులకు డిమాండ్ నోటీస్ ఇచ్చినట్లు మిగిలిన వారికి వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆదేశ్యాల మేరము చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్పరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్ మధు సూదన్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, డీఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాద్, సూర్యనారాయణ, డీఆర్డీవో విద్యాచందన, డీఎం అండ్ హెచ్‌వో డా॥ బి మాలతి, డీటీడబ్ల్యువో కృష్ణనాయక్, ఎప్డీవోలు ప్రకాష్‌రావు, మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడేళ్లుగా ఆశించిన వర్షాలు కురశాయి. భూగర్భ నీటి మట్టం పెరిగింది. చెరువులు, బావులు నిండాయి. పలుచోట్ల వరదలు కూడా వచ్చాయి. ఈ ఏడాది కూడా ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో భూమిలోని తేమశాతం పెరిగిన ందున వేసవిలో ఎండలు తక్కువగా ఉంటాయని ఆశించిన ప్రజలకు ప్రస్తుతం మండుతున్న ఎండలు చుక్కలు చూపిస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఎండలు తీవ్రమవుతాయని ఎప్పుడూ అనుకోలేదంటున్నారు. మూడు, నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నుండి 35 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదవుతున్నట్లు సమాచారం. రాత్రి 9-10 అవగానే చలి ప్రారంభమవుతుంది. తిరిగి ఉదయం మంచు కురుస్తుంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటుంది. వాతావరణ పరిస్థితులు గమనిస్తున్న జనం ఆందోళన చెందుతున్నారు. పలువురు జ్వరాల బారిన కూడా పడుతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పితో భాదపడుతున్నారు. ఆ క్రమంలో ప్రజలు మూలనున్న కూలర్లను, ఏసిలను బయటకు తీసి వాడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఫ్యాన్లను సైతం వినియోగించక తప్పడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఎసిలు విరివిగా వాడుతుండడడంతో ఈ నెల విద్యుత్ బిల్లులు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మద్యాహ్నం వేళల్లో కాళ్లకు చెప్పులు లేకుండా నడుస్తుంటే కాలుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ రకమైన పరిస్థితి చూడలేదంటున్నారు. బక్కెట్లు, గిన్నెలు, గాబుల్లో పోసి ఉంచిన నీరు సైతం వేడెక్కుతుంది. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఎండ తీవ్రత ఉగ్రరూపం దాలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు. మే నెలను తల్చుకుని మరింత ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జ్యూస్ సెంటర్లను అప్పుడే ప్రారంభించారు. ఎ ండ వేడిమికి తట్టుకోలేక నిమ్మరసాలు, జ్యూస్, తాగుతున్నారు. కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్స్‌కు గిరాకీ పెరుగుతుంది. జ్యూస్ సెంటర్లను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తున్నారు. మినరల్ వాటర్ వినియోగం కూడా పెరిగింది. చలికాలంలో అంతగా బిజినెస్ లేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నష్టపోయారు. ఎండ తీవ్రతల కారణంగా గిరాకీ పెరిగింది. ఈ ఏడాది వేసవిలో ఎండలు అసాధారణంగా ఉండే అవకాశం లేకపోలేదని భారత వాతావరణ సంస్థ పేర్కొంటుంది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడితే ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రుతుపవనాలపై ప్రభావం కూడా చూపవచ్చని అంటున్నారు. వాతావరణంలో అనూహ్య మార్పులతో అకాల వర్షాలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈ వేసవిలో వడగాడ్పుల తీవ్రత కూడా పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. సముద్ర జలాలు సైత ం వెచ్చబడితే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో జరగబోయే పరిస్థితులను ఊహించుకుని జనం ఆందోళన చెందుతున్నారు.

# రేవంత్ పాదయాత్రతో కాంగ్రెస్ పుంజుకుంటుందా..!

(మొదటి పేజీ తరువాయి..)

బీజేపీది వాపుతప్ప బలం లేదని నిర్ధారణకు వచ్చిన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోగలిగితే తమకే అధికారం వస్తుందని ధీమాతో ఉన్నారు.

**-రేవంత్ యాత్రతో జోష్..:**

ప్రధానంగా రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ బాధ్యతలను చేపట్టిన తరువాత పార్టీలో కొంత ఊపురాగా, ముఖ్యంగా యువతలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. తొలినాళ్లలో సీనియర్లు లాగినా హైకమాండ్స్ వైఖరిని చూసి వెనక్కు తగ్గి రేవంత్‌రెడ్డికి సహకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతానికి ఐకనయంగా కనిపిస్తున్నారు. అదే ఐక్యత ఎన్నికల వరకు కొనసాగించాలన్నది వచ్చే అవకాశముందని తెలిసింది. హాత్ సే హాత్ యాత్రతో కాంగ్రెస్‌పార్టీలో మరింత జోష్ పెరిగింది.

**-నియోజకవర్గంలో నాయకత్వ లేమి..:**

నియోజకవర్గంలో సరైన నాయకత్వం లేకపోవడంతో నాయకులు, కార్యకర్తలు అసహనంతో ఉన్నారు. ఇక్కడ నియోజకవర్గంలో బలమైన నేతలతో పాటు క్యాడర్ ఉంది. ఓటుబ్యాంకు కూడా ఉంది. వచ్చేఎన్నికల్లో ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తారో నేడు నియోజకవర్గంలో జరిగే యాత్రలోప్రకటిస్తే పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కార్యకర్తలు భావిస్తున్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః** 2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, వివి పాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ గురువారం చేశారు. ఈ సందర్బంగా ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు ఎన్ని వచ్చాయి. ఎన్ని పంపిణీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా వివి పాలెం లోని గుగులోత్ కృష్ణ ఇంటికి వెళ్ళి, వారి ఇంట్లో కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకొని ప్రిస్ప్రిప్షన్ కళ్ళద్దాలు పొందిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుగులోతు కృష్ణకు, గుగులోత్ కావేరికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అందినట్లు వీటితో కంటి చూపు చాలా మెరుగైనట్లు ఇప్పుడు చక్కగా కనిపిస్తున్నట్లు ఆనందం వెల్లిబుచ్చారు. పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచితంగా మందులు, కళ్ళద్దాలు అందించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు వెంటనే ఇవ్వడం జరుగుతున్నట్లు, ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అవసరమైనవారికి సరఫరా కోసం ఇండెంట్ చేసి, వారి వారి ఇండ్ల వద్దకే అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాకు 1888 ప్రిస్కిప్షన్ కళ్లద్దాలు ప్రాథమకి ఆరోగ్య కేంద్రాలకు చేరగా, ఇప్పటికే 1305 కళ్ళద్దాలు లబ్దిదారులకు ఆందజేసినట్లు ఆయన అన్నారు. జవనరి 18న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల పాటు కొనసాగుతుందని, 55బృందాల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్య అదికారిణి డా॥ బి మాలతి, వైద్యాధికారిణి డా॥ సంధ్యారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాలల ప్రవేశాలకు విద్యార్థుల ఎంపికలు

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

**భద్రాచలం, ప్రభాతవార్త :** 2023 -2024 విద్యా సంవత్సరమునకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న రెండు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని (బాలురు), కచేనపల్లి (బాలికలు), వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి హైద్రాబాద్ నందు, 5వ తరగతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలల్లో ప్రవేశాలకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాల్వంచ నందు, ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు గిరిజన ఆశ్రమ హై స్కూల్ ఉసిరికాయలపల్లి ఖమ్మం జిల్లా నందు, ఈ నెల 25 నుండి 28 తేదీలలో జరుగు జిల్లా స్థాయి ఎంపికలకు 5వ తరగతి నందు ప్రవేశం కొరకు 31 ఆగష్టు 2023 నాటిని 9 నుండి 11 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు హాజరుకావాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్టు (9 అంశాల నందు) ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు 18 మార్చ్ 2023 నుండి 21 మార్చి 2023 తేదీలలో తుది ఎంపికలు నిర్వహించి ప్రతిభ కనబరిచి విద్యార్థిని, విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలకు హాజరగునట్లు చూడాల్సిందిగా ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం సంచాలకులు ఆర్.రమాదేవీ, గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం ఉపసంచాలకులు కృష్ణనాయక్‌ల 8978477345, 9440154345లను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

### ఒకరి మృతి..ఇద్దరికి గాయాలు

### మృతుడి బంధువుల ఆందోళన

**గూడూరు/గంగారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పట్టణంలోని జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకున్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో గంగారం మండలం కొత్తగుంపుకు చెందిన ధనసరి లక్ష్మయ్య (40) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గంగారంకు చెందిన లక్ష్మయ్య తన భార్య, కొడుకుతో కలిసి గూడూరు మండలంలోని మట్టెవాడ గ్రామం లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లాడు. వేడుక తర్వాత తమ స్వగ్రామానికి తరలి వెళ్లేందుకు గురువారం మధ్యాహ్నం గూడూరుకు చేరుకున్నారు. అక్కడ తన భార్య సుమలత, కొడుకు లక్కీని హన్మకొండ పంపించేందుకు బస్సు ఎక్కించాడు. ఆ తర్వాత లక్ష్మయ్య గంగారం గ్రామానికి వెళ్లేందుకు ఆటో ఎక్కగా అదే సమయంలో తన బంధువైన గంగారం గ్రామానికి చెందిన ములక ప్రభాకర్ ద్విచక్రవాహనంపై అక్కడికి చేరుకోవడంతో ఆయన ద్విచక్రవాహనంపై లక్ష్మయ్య తన గ్రామానికి బయలు దేరారు. కాగా నర్సంపేట రోడ్డులోని పెట్రోల్‌బంక్ వద్ద వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వెనక నుండి వేగంగా వచ్చిన లోడ్ లారీ ఒకటి ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంతో పాటు దానిపై ప్రయాణిస్తున్న వారంతా రోడ్డుపై పడిపోయారు. ఈ సంఘటనలో లారీ కింద పడి నడుం కింది భాగమంతా నుజ్జునుజ్జయి పోయిన లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న ప్రభాకర్ భార్య కోటేశ్వరి తీవ్రంగా గాయపడగా ప్రభాకర్‌తో పాటు వారి మూడేళ్ల కూతురు నందిక స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే వీరిని 108లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఆ తర్వాత వరంగల్ ఎంజిఎంకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పోలీస్‌స్టేషన్‌కు పరిగెత్తినట్లు తెలిసింది. ప్రమాద సంఘటన సమాచారం అందుకున్న ఎస్ఐ సతీష్ గౌడ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. లక్ష్మయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం గదికి తరలించారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.





#### మృతుడి బంధువుల రాస్తారోకో....

రోడ్డు ప్రమాదంలో ధనసరి లక్ష్మయ్య మృతి చెందిన విశయం తెలుసుకొని గంగారం నుండి అతని బంధువులు గూడూరు తరలి వచ్చారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరుకు చెందిన లారీ యజమానిని వెంటనే గూడూరుకు రప్పించి మాట్లాడించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో గురువారం రాత్రి ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేపట్టి నినాదాలు చేసారు. విశయం తెలుసుకున్న ఎస్ఐ సతీష్‌గౌడ్ అక్కడికి చేరుకొని

## కంటి వెలుగు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరం లాంటిదని స్థానిక సర్పంచ్ శంకేషి శోభ కమలాకర్ అన్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో ప్రజలు కంటి చూపు మందగిస్తే వెంటనే శిభిరానికి వెళ్లి కంటి పరీక్షలు చేసుకొని కళ్లజోళ్లు తీసుకోవాలన్నారు. కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లల్లో నలకలు రాకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ వనమాల, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆప్తాలిక్ ప్రసన్న జ్యోతి, ఏఎన్ఎం కోమల, డాటా ఆపరేటర్ నవీన్, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలో ఫోటోలు పెడితే ఉపేక్షించేది లేదు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :**

తమ ప్రమేయం లేకుండా ఫ్లెక్సీలో తన ఫోటోలు ఏర్పాటు చేయడం సరికాదని జనగామ జిల్లాస్టాండింగ్ చైర్మన్ మారపాక రవి మండిపడ్డారు. గురువారం డివిజనన కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యే రాజయ్య అని, ఆయన 13సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉంటూ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే పదవిని త్యాగంచేసి రాష్ట్రసాధనలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. కొంతమంది నాయకులు అధికారం కోసం ఆరుద్ర పురుగులాగ వస్తు ఉంటారన్నారు. మల్లన్నగండి సమావేశంలో ఫ్లెక్సీలో తమ ప్రమేయం లేకుండా తమ ఫోటోలు పెట్టి కార్యకర్తల మధ్య విబేధాలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తాము ఎల్లప్పుడు రాజయ్య వెంటే ఉంటాని తెలిపారు. సమావేశంలో గుజ్జరి రాజు, కందుల రేఖ గట్టయ్య, బొమ్మిశెట్టి సరిత బాలరాజు, తాటికొండ సురేష్‌కుమార్, చల్లా చందర్‌రెడినడ, మాచర్ల గణేష్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం

**జఫర్‌గడ్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :**



ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసందని బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. గురువారం మండలంలోని తీగారంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్నర్ మీటింగ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. అభివృద్ధి ఆమడదూరంలో ఉన్నదని ఆరోపించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం సభ్యులు బుర్ర తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల నగేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు యాకస్వామి, అసెంబ్లీ సోషలన మీడియా కోకన్వీనర్ తౌటి శ్రావణ్‌గౌడన, దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, దళితమోర్చ మండల అధ్యక్షులు ఇల్లందుల సారయ్య పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



### ఎట్టకేలకు విద్యార్థులు బడిలోకి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొండాయిల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శిబిరం ఏర్పాటు చేయగా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆరుబయట ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల ముందు కూర్చున్న కథనం వార్త పత్రికల్లో రావడంతో పాటు వివిధ సంఘాల నాయకులు బుధవారం పరిశీలించగా దీనిపై స్పందించిన మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ కొండాయిల్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు గురువారం చేరుకొని కంటి వెలుగు శిబిరాన్ని మరో చోటికి మార్చి విద్యార్థులు పాఠశాల భవనంలోనే విద్యను అభ్యసించే విధంగా చొరవ తీసుకున్నారు. దీంతో ఎట్టకేలకు విద్యార్థులు బడిలోకి చేరినట్లు దీనికి వివిధ సంఘాల నాయకులు వార్త పత్రికతో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్ తదితరులు ఉన్నారు.

### దేవాదుల కాలువలో పడి యువకుడి మృతి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు దేవాదుల కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చాగల్లు గ్రామశివారున బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఒడ్డెగూడెం గ్రామానికిచెందిన బానోతు శ్రీను తన గ్రామస్తులతో కలిసి చాగల్లు గ్రామానికి వ్యవసాయ పనుల నిమిత్తం గతంలో వచానచరు. బుధవారం సాయంత్రం బానోతు శ్రీను చాగల్లు గ్రామ సమీపంలోని దేవాదుల కెనాల్‌వైపు కాలకృత్యాలకు వెళ్లగా ప్రమాదవశాత్తు కెనాల్‌లో జారి పడిపోయాడని, చుట్టుపక్కల వారు చూసి వెతికినా కూడా దొరకలేదని, గురువారం ఉదయం గ్రామస్థుల సహాయంతో కెనాల్‌లో గాలించగా శ్రీను మృతదేహం లభించిందని తెలిపారు. మృతుడి బావ కుర్ర అశోక్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయడం జరిగిందన్నారు.

### కానిస్టేబుల్ మృతితో బెటాలియన్‌లో విషాధఛాయలు

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 16:**



వరంగల్ జిల్లా మామునూర్‌లోని నాలుగవ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్‌కి చెందిన పోలీస్ కానిస్టేబుల్396 బ్యాచ్‌నంబర్ వేముల శివ(30) అనారోగ్య కారనాల వలన హైద్రాబాద్‌లో ఓ ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య విమల, కుమారుడు సంవత్సరం బాలుడు విహాన్ శౌర్య ఉన్నారు. మృతుడు హన్మకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం ముల్కనూర్ గ్రామానిక చెందిన వాడని బెటాలియన్ సబ్బంది తెలిపారు. ఈ సంధ్భంగా బెటాలియన్ అధికారులు అసోసియేషన్ సబ్యులు వారి ప్రగాడ సంతాపం తెలిపారు.

పరకాల వార్త

## మంత్రి ఎర్రబెల్లిపై నిందలు వేస్తే సహించేది లేదు

**-మహబూబ్‌నగర్ గ్రామ ప్రజలు**



రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై నిందలు వేస్తే సహించేది లేదని మహబూబ్‌నగర్ గ్రామ ప్రజలు అన్నారు. గురువారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై అసత్య ఆరోపణలు చేస్తూ మహబూబ్‌నగర్ గ్రామంలో 80 ఎకరాల భూమిని కబ్జా చేశాడని మాట్లాడారని, వారీ మాటల్లో ఎలాంటి నిజం లేదని వారన్నారు. తమ గ్రామంలో ఎలాంటి భూమి కబ్జాకు గురి కాలేదని, కబ్జా చేసినట్లు నిరుపిస్తే బహిరంగ చర్చకు వస్తారా అని ప్రశ్నించారు. 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని మంత్రి ఎర్రబెల్లిపై నిందలు వేయడం సరికాదని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి భూ కబ్జాకు పాల్పడినట్లు నిరూపిస్తే ముక్కు నేలకురాస్తానని, దీనికి వారు సిద్ధమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గాదె రవీందర్‌రెడ్డి, లక్కం సురేష్, చిక్కొంద వీరస్వామి, పెండ్లి కొమురెల్లి, పెండ్లి మల్లారెడ్డి, చెన్నబోయిన వెంకన్న, ఎర్రయా, చెన్నబోయిన రవి, ఈసీరెడ్డి రాజు, యార మల్లయ్య, గూడ రాజు, ఎలుకపెల్లి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వ పాలనను అంతమొందించాలి



రాయపర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అవినీతి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను అంతమొందించాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. గురువారం మండలంలోని సన్నూరు గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటమి తప్పదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, రావుల అనిల్, గణేషన, ప్రవీణ్,ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజాసేవకుడిని...

**-రూ.1.56కోట్లతో మంగపేట పీహెచ్‌సీ భవన నిర్మాణానికి భూమిపూజ**

**-ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

మలకలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

ఒక రాజకీయ నాయకుడిగానే కాదు...నేను ప్రజాసేవకుడిని కూడా..నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్నటికీ వెనక్కు తగ్గేదేలేదని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మంగపేటలో నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.1.56కోట్లతో భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నుంచి ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించి తన చేతులమీదుగా ఈ నిర్మాణ పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ సార్ రాష్ట్రంలో ప్రభుత్వ దవాఖానాలను కార్పోరేట్ వైద్యశాలలకు ధీటుగా ఆధునీకరించి వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి విషయంలో వెనక్కు తగ్గేది లేదని...తాను రాజకీయ నాయకుడిగా



ఉన్నా ప్రజలకు సేవచేసే ప్రజాసేవకుడిగా మారతానన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని, ఇప్పటికే మండలానికి పెద్దమొత్తంలో నిధులు తీసుకువచ్చానని గుర్తుచేశారు. అనంతరం మంగపేట వైద్యశాలలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందించి గర్భిణులు ప్రసవించగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలనే గొప్ప మనస్సుతో సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన పథకం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అని ఆయన పాలనదక్షతను కొనియాడారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం వివాహం చేసుకున్న వారికి అందజేసే కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మెచ్చా లబ్దిదారులకు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అందజేశారు. మండలంలోని జగన్నాథ పురంలో రామాలయాన్ని సందర్శించిన మెచ్చా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆయన్ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పెదగమల్ల ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుక, మొగరాలగుప్పలో కీసరి రాములు, జయమ్మ దంపతుల కుమార్తె రజిత వివాహవేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా రాజాపురంలో సున్నం చంద్రం, యమున దంపతుల కుమార్తె ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీ మెహరామణి, మండల కార్యదర్శి శెనగపాటి అంజి, సర్పంచ్‌లు గడ్డం భవానీ, కారం సుధీర్, వాడే లక్ష్మి, సున్నం సుధాకర్, గొల్ల పెంటయ్య, కేసరి శ్రీను, సున్నం సుశీల, నాయకులు తాండ్ర రాంబాబు, నందమూరి సురేష్, కొండవీటి రాజారావు, సత్యనారాయణ, రమేష్, గడ్డం నతానియేల్, అనుమోలు నర్సింహారావు, రమణ, సురభి రాజేష్, కొమరయ్య, మంగపతి, యువజన విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు గుంట్రు కృష్ణ, బొంతు నందు, వెల్కం వెంకటేష్, కనకం సతీష్, వాసు, దుర్గారావు, కనకం సత్తిబాబు, ప్రవీణ్, సంతోష్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# రేవంత్ హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల**

పినపాక ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర నియోజకవర్గంలో విజయవంతం అయిందని మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం మాటాడుతూ.. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తలపెట్టిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొని రేవంత్ రెడ్డి బ్రహ్మానందం పట్టారని అన్నారు. కాంగ్రెస పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో యాత్రకు పినపాక మండల కాంగ్రెస్ నుంచి 2000 మంది కార్యకర్తలను తరలించడం జరిగిందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఏడు



మండలాల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు పాదయాత్రలో పాల్గొన్నారు అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రభంజనాన్ని చూసిన అధికార పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వాట్సాప్‌లో వారి అసహనాన్ని వ్యక్తం చేశారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకరతలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం

**-ముఖ్యఅతిధిగా కన్వీనర్ పున్నం బిక్షపతి**

పినపాక ప్రభాతవార్త:

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోష బీజేపీ భరోసా కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు దూలపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారని అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నియోజకవర్గ కన్వీనర్ పొన్నం బిక్షపతి హాజరయ్యారు. మండల పరిధిలోని జానంపేట, దూగినేపల్లి, వెంకటరావుపేట గ్రామంలలో ఇంటింటికి తిరుగుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి



వివరించారు. దేశ రక్షణ కోసం, ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజలు ఓటు వేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పాటిపండ్ల శ్రీను, ఇనుకుర్తి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పటేల్ వెంకటనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు దంతాలూరి రాంచంద్ర రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

ప్రభాతవార్త
ప్రతినిధి–హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేకర్ రావు జన్మదినాన్ని పురస్కరి ంచుకొని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అండ్ కాకతీయ క్రికెట్ అకాడమీ వారు సంయుక ్తంగా నిర్వహిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కేసీఆర్ క్రికెట్ చాంపియన్ షిప్–2023ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాస్ వేసి మ్యాచ్‌లను అధికారి కంగా ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్, బౌలింగ్ వేస్తూ ఉత్సాహ పరిచారు. కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లుతూ గొప్పగా దేశానికి సేవ చేయాలని వారు భగవంతున్ని ప్రార్థిస్తూ కేక్ కట్ చేసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉందని పాం ర్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఉద్యమ నేత తెలంగాణ రథసారథి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక, క్రీడా, సేవా కార్యక్రమాలను గులాబీ అభిమానులు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌వి మరియు కాకతీయ క్రికెట్ అకాడమీ వారు గత మూడేండ్లుగా గొప్ప టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని వినోద్ కుమార్ అన్నారు. వాడ వాడలా కేసీఆర్ క్రికెట్ ట్రోఫిని నిర్వహించి అందులో నుండి ఆటగాళ్లను దేశానికి అందించేందుకు వేదికలుగా నిలవాలని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే టీంలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని గత మూడేండ్లుగా బీఆర్ ఎస్‌వి మరియు కెపిఎ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని యువత లోని క్రికెట్ చాంపియన్ షిప్‌ను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అందించేందుకు కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌ను విజయ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కాబట్టి యువత క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభకు పదును పుడుతూ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఇందులో పాల్గొ ంటున్న సుమారు 50 జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నిర్వాహకులు పాల్గొన్నారు.






# హన్మకొండ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు

-చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ ఆర్టీసి బస్టాండ్ విస్తరణ, ఆధునీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్‌తో కలిసి బస్టాండ్ అభివృద్ధి, సుందరీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం బస్టాండ్ పరిసరాలలో కలియతిరుగుతూ ప్రయాణికులతో ఆర్టీసీ అందిస్తున్న సేవల గురించి తెలుసుకుంటూ అనంతరం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సజ్జనార్ దృష్టికి చీఫ్ విప్ తీసుకెళ్లారు. 13 ఎకరాల్లో ఉన్న హనుమకొండ బస్టాండ్ నుండి వివిధ డిపోలకు చెందిన 1600 బస్సులు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రజా రవాణాలో అత్యంత ముఖ్యపాత్రను పోసిస్తున్నాయని చీఫ్‌విప్ అన్నారు. దాదాపు 45 ఏండ్ల క్రితం నిర్మించబడ్డ హనుమకొండ బస్టాండ్‌ను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునీకరించాల్సిన అవసరం తప్పకుండా ఆర్టీసి అభివృద్ధిపై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, సంబంధిత మంత్రి అజయ్‌కుమార్ అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సంస్థ ఎండి. సజ్జనార్‌ల చొరవతో హనుమకొండ ఆర్టీసి బస్టాండ్‌ను చాలా సుందరంగా తీర్చిదిద్దుతామని వినయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్, వీసీ సజ్జనార్, కూడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, రీజనల్ మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగమంతుల జాతరలో పాల్గొన్న జడ్పి ఫ్లోర్‌లీడర్



నెక్కొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో యాదవ కులస్తులు నిర్వహించిన లింగమంతుల జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్పిఫ్లోర్ లీడర్‌పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, పిఏసిఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, స్థానిక సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, నాయకులు ఆవుల చంద్రయ్య, గద్దాసు గోపాల్, అన్నమనేని సంతోష్, మేకల వెంకటనారాయణ, మేకల వంశీ, బోయిన నరేందర్, పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ఖానాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఎవరైనా కాని చట్టాలను అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ కర్ణాకర్ అన్నారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలో భూ ఆక్రమణ పిటీషన్‌పై విచారణ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంద ర్శించి మొక్కను నాటారు. ఈ సందర్భండీ డీసీపీ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా కూడా చట్టాలకు లోబడి ఉండాలని చట్టాలను అతిక్రమించవద్దని అన్నారు. యువ కులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారి భవిష్యత్‌ను బంగారు భవిష్యత్‌గా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంపత్‌రావు, సిఐ సూర్యప్రసాద్, కానిస్టేబుల్‌లు మహేందర్, సీతారామ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా డాక్టర్ బండా ప్రకాష్



ప్రభాతవార్త ప్రతినిధి–హన్మకొండ

తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా వరంగల్‌కు విచ్చేసిన సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వన్నాల శ్రీరాములు, డీంబాయ్ టీవీ సీఈవో, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, బిజేయూ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్ వేముల సదానందం నేత గురువారం శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పదవి డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ వన్నె తెచ్చి మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# నూతన డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

శాసనమండలి డిప్యూటి చైర్మన్‌గా నియమించబడిన ఎమ్మెల్సీ బండప్రకాష్‌ను హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, డీఆర్వో వాసుచంద్ర గురువారం రోడ్డు, భవనాల అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# గొప్ప సాహితీ వేత్త విమర్శకురాలు డాక్టర్ కందాల శోభారాణి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :



గొప్ప సాహితీ వేత్త విమర్శకురాలు డాక్టర్ కందాల శోభారాణి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ సెమినార్ హాల్ విశ్వవిద్యాలయ పార్ట్‌టైం, కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వై. రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నిరంతర అధ్యయనం శ్రమజీవి శోభారాణి అని అన్నారు. ఆమె విమర్శలో పరిపక్వత ఉంటుందని, నాణ్యమైన రచనలకు ఆమె ముందుంటుందని, స్త్రీవాద సాహిత్యంపై ఆమె చాలా రచనలు ఉన్నాయన్నారు. కష్టాలను అధిగమించడంలో తనవంతు ప్రయత్నం చేస్తూం ఉండేదని, నేటి విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఆమె జీవితం ఒక మార్గదర్శకం అని కొనియాడారు. సభలో తెలుగు విభాగాధిపతి ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ఆచార్య బి. సురేష్‌లాల్ మాట్లాడారు. కార్యక్రమంలో కందాల శోభారాణి భర్త శోభ రమేష్, కుమారుడు కౌశిక్, డాక్టర్ యాదగిరాచార్యులు, శ్రీధర్‌కుమార్ లోద్, పి. కరుణాకర్, కృష్ణయ్య, అంజన్‌రావు, చిర్రరాజు, సదాశివ, శేషు, ఎర్రబోజు రమేష్, శంకరయ్య, వినోద్, సత్యక్క, వినీత, సుజాత, రాజేశ్వరి, మధుశ్రీ, సాదురాజేష్, నరేందర్‌నాయక్ పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదు

**-పాదయాత్రలో దొంతికి జన నీరాజనాలు**

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

తొమ్మిదేళ్ల బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో దేశ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఒరిగి ఒదేమి లేదని ఎపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జూడో యాత్రలో భాగంగా గురువారం పట్టణం లోని 6, 7, 8, 9 వార్డుల్లో పాదయాత్ర కొన సాగింది. పట్టణంలోని నెక్కొండ రోడ్డు పోచమ్మ దేవస్థానం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ద్వారకపేట వరకు కొనసాగింది. పాదయాత్రలో మహిళలు దొంతికి హారతులు ఇచ్చి తిలకం దిద్ది స్వాగతం పలికారు. అదేవిధంగా యువకులు, కాంగ్రెస్ నాయకులు దొంతికి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అన్ని వస్తువులపై ధరలు పెంచి సామాన్య మానవుల నడ్డివిరుస్తుందని ఇప్పటికే కోటి 20లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. దేశంలో ఇందిరమ్మ పాలన వస్తేనే పేద కష్టాలు తీరుతాయన్నారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ నాలుగు వేల కిలో మీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నాడని రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పాలన రావడం ఖాయమన్నారు. ఇక రాష్ట్రంలో గత 9 సంవత్సరాల నుంచి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది తప్పా ప్రజలకు ఇచ్చి హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రైతులకు 24గంటల కరెంటు ఉత్తమాటేనని ఎన్నికల ముందు ఇచ్చిన రూపాయల లక్ష రుణమాఫీ నేటికి జాడలేదన్నారు. ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి, దళితులకు మూడ కురాల భూమి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం ఊసే లేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గారడి మాటలు చేస్తూ స్వలాభాపేక్ష కోసమే పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల మయం చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూపాయలు 25వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉంటే నేడు రూపాయలు 4లక్షల 20వేల కోట్ల అప్పులు చేశాడన్నారు. అదేవిధంగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్, కేజీ టూ పీజీ విద్య, ఆరోగ్య శ్రీ, పాత్రికేయులకు ఆరోగ్య భద్రత కార్డులు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు పెట్టి ఆచరించడంలో పూర్తిగా విఫలం అయ్యార న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదల ఇంటి నిర్మాణానికి రూపాయలు ఐదు లక్ష లు, రైతులకు ఏకకాలంలో రూపాయలు 2లక్షల రుణమాఫీ, రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని వంటింటి మహిళలకు రూ.500కే గ్యాస్ సిలెండర్, విద్యార్థులకు రూ.5వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లిస్తామని, రెండు లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీని రూ.ఐదు లక్షల వరకు పెంచుతామన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో సమస్యలు ఉన్నాయని పాదయాత్రలో సమస్యలు తెలుసుకొని అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, ఇస్లావత్ పద్మాబాయి, యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, పట్టణ మహిళా అధ్యక్షులు నూనె పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు ఆరంభం అయ్యాయని పోరాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పులపాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం అని మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని 8,9డివిజన్లోని పోచమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించి ఆరు ఏడు డివిజన్ వరకు హాత్ సే హాత్ జూడో యాత్ర ఈ కార్యక్రమంలో అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కొలువుల వెంకటేశ్వర్లు, ఎదబోయిన రాజు, పెసరు రాములు, ఏఐసీసీ సభ్యులు, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా కుటిల రాజకీయాలను ఎదుర్కొనేందుకు ముందుకు సాగాలని, ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు భరోసానివ్వడంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర భాగాన నిలపాలని, కాంగ్రెస్ కార్యకర్తకు ఎలాంటి రాజకీయ ఒత్తుడులు ఉన్న నేను మీకు అండగా నిలబడతానని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల వినోద సాంబయ్య, ఒర్సు అంజలి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, నియోజకవర్గ, మండల, 24 డివిజన్ల కమిటీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో వంద శాతం పన్నులు వసూలు చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి కల్పన**

నల్లబెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన పేర్కొన్నారు. మండలంలోని గురువారం కన్నా రావుపేట గ్రామంలోని రైతు వేదిక భవనంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ గ్రామ కంఠం భూములలో అనుమతులు లెని సెల్‌టవర్స్, వ్యాపారస్తులు గ్రామాల్లో ట్రేడ్ లైసెన్స్‌లు అందరు తీసుకునేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యదర్శులు ఉదయం 9గంటల సమయం లోపే డీఎస్ఆర్ హాజరు పట్టికలో నాలుగు ఫోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామాలలో నీరు, విద్యుత్, వంటి మౌళిక వసతులు వైకుంఠ దామాలలో కల్పించాలని ఆమె సూచించారు. ప్రతి పనిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పెండింగ్ విద్యుత్ బిల్లులను చెల్లించాలని పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రణాళిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో డంపింగ్ యార్డులలో చెత్త ద్వారా వర్మికంపోస్టు తయారు చేయాలని నర్సరీలోని మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. అనంతరం గ్రామంలో జరిగిన పనులను పరిశీలించి గ్రామంలో కాలి నడకన పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పిన టిఆర్ఎస్ నాయకులను నిలదీయాలి- రేవూరి



నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన టిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రజా గోస.. బిజెపి భరోసా.. కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి నర్సంపేట పట్టణ కేంద్రంలోని ద్వారకపేట శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ పాలక్ కట్ట సుధాకర్, రేవూరి ప్రకాష్‌రెడ్డిలకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెడుతూ వస్తుందన్నారు. ఇంకెంత కాలం వారి మాటలు ప్రజలు నమ్మలేరని అన్నారు. ఇప్పటికే మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. రాభోయే ఎన్నికల్లో నర్సంపేట గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కండక్టర్‌కు లక్ష రూపాయలు అందజేత



నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కండక్టర్ వేల్పుల స్వామికి నర్సంపేట డిపో కార్మిక మిత్ర బృందం బాధ్యులు గొలనకొండ వేణు ఆధ్వర్యంలో డిపో ఉద్యోగులంతా కలిసి ఒక లక్ష రూపాయలతో పాటు రెండు నెలలకు సరిపడే నూనె, పప్పు ఇలా 17 రకాల నిత్యవసర సరుకులు, ఆపిల్స్, ద్రాక్ష ఇలా 7 రకాల పండ్లను గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. సంగెం మండలం రామ చంద్రాపురం (గొల్లెర్ల) గ్రామానికి చెందిన నర్స ంపేట డిపో కండక్టర్ స్వామికి రెండు కిడ్నీలలో రాళ్లు వచ్చి ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం ఆర్టీసీ ద్వారా నిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నాడు. గత రెండు సంవత్సరాల నుండి కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారింది. డ్యూటీ చేయలేని పరిస్థితి. అతని కుటుంబ పరిస్థితికి చలించి డిపోకి చెందిన కండక్టర్ గొలనకొండ వేణు కార్మిక మిత్ర బృందం సహాయంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం మొదలు పెట్టారు. డిపో అంతా కలిసి సాయం అందజేసి తోడుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గొలనకొండ వేణు, బొడిగె రాజు, ఏఎం రావు, ఒరుగంటి కొమ్మాలు, టీఎస్ సింగ్, ఒరుగంటి శంకర్, కొత్తపెల్లి రవీందర్, ఏపీ రావు, డీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నెక్కొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాదావత్ బాలాజీ వెన్నెల దంపతుల కుమార్తెలు స్వాతి మహేష్, శ్వేత గణేషన్, వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతిమాధవరెడ్డి, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దూదిమెట్ల మల్లికేయాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మండల సీనియర్ నాయకులు మూసిన శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, రెడ్లవాడ ఎంపిటిసి మాలోతు రవి, సీనియర్ నాకులు దూదిమెట్ల కొమురయ్య, మాల భద్రయ్య, రావుల వేణు, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**పీఆర్టీయుటిఎస్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం**

**పీఆర్టీయుటిఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజయ్య**

వెంకటాపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయుటిఎస్ సంఘం ఎంతో కృషి చేస్తుందని వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్యలు అన్నారు. మండంలోని పాలంపేట జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో పీఆర్టీయుట ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన బొల్లికొండ శ్రీనివాస్‌ను గురువారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం కార్యకలాపాలలో ఎంతో చురుకుగా పనిచేసే శ్రీనివాస్ సేవల ను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంలో మరింత చురుకుగా వ్యవ హరించాలని, పీఆర్టీయు సంఘం పటిష్టతకు పాటుపడాలని శ్రీరం గం, రాజయ్యలు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రభాకర్, ఉపాధ్యాయులు చందర్, రాజేష్, రమేష్, వెంకన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత



ములుగు టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త జిల్లా కేంద్రంలోని బాలాజీ సినిమా హాలు వెనకాల కాలనిలో నిరుపేద కుటుంబానికి చెందిన బానాల రాజయ్య మృతి చెందగా శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ అంత్యక్రియల నిమిత్తం మానవతా దృక్పథంతో మూడు వేల రూపాయలు అందించారు. మృతుని భార్య, కుమారుడు నరేష్‌కు పొడిశెట్టి దిలీప్ కుమార్, గాదె రాజు, మాద అంబేద్కర్ బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలంటే విద్యార్థులు భయం వీడాలి

**డీసీఈబి సెక్రటరీ విజయమ్మ**



వెంకటాపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : పరీక్షలంటే విద్యార్థులు భయం వీడాలని డీసీఈబీ సెక్రటరీ విజయమ్మ అన్నారు. మండలంలోని పాలంపేట, లక్ష్మీదేవిపేట హైస్కూల్‌లను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులను ప్రతి సబ్జెక్టులో ప్రశ్నలు అడిగి, ప్రశ్నపత్రాలపై ఉన్న అవగాహనను పరీక్షించారు. పిల్లలకు నిర్వహించిన పరీక్షలు, పిల్లలు రాసిన ప్రశ్నా పత్రాలను, ప్రత్యేక తరగతుల తీరును, ఉపాధ్యాయుల దినచర్య పుస్తకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు పూర్తి సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రణాళికతో చదువుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ విక్రం, హెచ్.ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, అనిత, కృష్ణమూర్తి, వేణు, బాలాజీ, రవి, అనిల్ పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జాక్ కన్వీనర్‌గా మడుగూరి నాగేశ్వర్‌రావు

ములుగు టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై ములుగు జిల్లా జాక్ కన్వీనర్‌గా మడుగూరి నాగేశ్వర్‌రావు, గౌరవ సలహాదారులుగా పొదెం కృష్ణప్రసాద్, జాయింట్ కన్వీనర్‌గా ఏళ్ల మధుసూధన్, కో కన్వీనర్లుగా గుల్లగట్టు సంజీవ, హట్కర్ సమ్మయ్య, సర్వర్ అహ్మద్, సైతం శ్రీనివాస్ రెడ్డి, జనగాం బాబురావు, మంకిడి రవి, కొర్ర రాజన్న, కోటయ్య, కిర్మాణి, పొడియా కుమార్, మక్బూల్ పాషా, కో కన్వీనర్, మీడియా ఇంచార్జీగా అన్నవరం రవికాంత్, ఆర్థిక కార్యదర్శిగా శిరువ సతీష్‌కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వినాయక్, లక్ష్మీనారాయణ, దశరథ్, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామయ్య కళ్యాణానికి గోటి తలంబ్రాలకు ఒడ్లు అందజేత



ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని భక్తులకు రాజమండ్రి వారు పంపిణీ చేసిన ధాన్యపు ప్యాకెట్లను సాయిబాబా ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు జాస్తి శ్రీకాంత్ గురువారం భక్తులకు అందజేశారు. త్వరలో జరిగే భద్రాచలం, ఒంటిమిట్ట శ్రీ సీతారామచంద్రస్వామివార్ల కళ్యాణానికి భక్తులు ప్రతి ఏడాది గోటితో ఒడ్లు వలిచి తలంబ్రాలు స్వామివారికి పంపించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం సుమారు 100 ఒడ్లు ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండియా సారయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**- శివాలయం కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం**

ములుగు టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ఈనెల 18న జరిగే మహా శివరాత్రి జాగరణ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ములుగులోని నగరేశ్వరస్వామి దేవాలయం (శివాలయం) కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, గీతాంజలి ఆర్కెస్ట్రా, పెండ్యాల జయశీల బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడతాయని అన్నారు. అనంతరం జాగరణ ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నేరెళ్ల శంకర్, మావురపు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదం కుమార్, కార్యదర్శి కోయిల కవిరాజు, పరికిరాల రవి, కోశాధికారి కొత్తపెల్లి బాపురావు, ప్రచార కార్యదర్శి యాసం రాజ్ కుమార్, సభ్యులు రావుల శిరీష, గుగ్గిల్ల జయ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త : టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గురువారం రేవంత్‌రెడ్డితో పాటు ఆది శ్రీనివాస్ పాదయాత్ర చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యనిర్వాహకుడిగా డాక్టర్ సుల్తాన్‌రాజ్



జనగామ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త : బీఆర్ఎస్‌పార్టీ జనగామ జిల్లా కార్యాలయ నిర్వాహకుడిగా జనగామకు చెందిన డాక్టర్ సుల్తాన్‌రాజును పార్టీ అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి గురువారం నియమించారు. ఈమేరకు సుల్తాన్‌రాజన తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని, పార్టీ కార్యాలయ బాధ్యతలు అప్పగించినందుకు సంతోషం వ్యక్తంచేశ్వారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్, నాయకులు బి.సిద్దిలింగం తదితరులు ఉన్నారు.

# పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

**నియామక పత్రం అందజేసిన జిల్లా నాయకులు**



ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బొల్లికొండ శ్రీనివాస్ ను పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావులు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిలు గురువారం అందజేశారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించి నందు కు రాష్ట్ర నాయకులు శ్రీపాల్ రెడ్డికి, కమలాకర్ రావులకు, జిల్లా నాయ కులు సత్యనారాయణ, యాకుబ్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగంకు, ప్రధా న కార్యదర్శి అడిచర్ల రాజయ్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సారాలమ్మతల్లి పండుగ

## జగన్నాయకులగూడెంలో సందడి

**గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో గురువారం సారాలమ్మ పండుగను ఘనంగా ప్రారంభించారు. ప్రతి రెండు సంవత్సరాలకొకమారు మాఘ బహుళ దశిమి నుండి మూడు రోజుల పాటు ఈ పండుగను జాతరలా జరుపుకోవడం గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. గ్రామ సమీపంలోని గుట్టపై సారాలమ్మ తల్లి వెలిసినట్లుగా గ్రామపెద్దలు చెపుతుండగా అక్కడి చెరువు సమీపంలో సారాలమ్మతల్లి గుడిని కూడా ఏర్పాటు చేసారు. కాగా పండుగ సందర్భంగా తొలిరోజు బుధవారం సాయంత్రం గుట్టపై నుండి గ్రామ ఆదివాసీలు సారాలమ్మ తల్లిని కిందికి దించి గుడిలోకి చేర్చారు. కొత్తగూడ మండలం పెగడపల్లి నుండి పగిడిద్దరాజును కూడా అదేరోజు సారాలమ్మ గుడికి తరలించారు. గ్రామానికి చెందిన పెనక వంశీయులు దేవతల పానుపులను గుడికి చేర్చారు. గురువారం ఉదయం గ్రామానికి ఇరువైపులా రహదారిపై పొలి చల్లి గ్రామసమీపంలోని మరో గుట్ట సూరు ్యని గుట్ట నుండి వనం తెచ్చి గుడి మెలిగారు. గుట్ట నుండి వనాన్ని తరలించే ఘట్టం ప్రత్యేకతను సంతరించుకుంది. గ్రామానికి చెందిన ఆదివాసీలందరు జాతర సాంప్రదాయ దుస్తులు ధరించి ఊరేగింపుగా సారాలమ్మ గుడి వరకు వనాన్ని తరలించారు. డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు నిర్వహించగా ఇంటింటికి నీళ్ల ఆరబోసి స్వాగతం పలికారు. కొమురంభీంనగర్ నుండి ప్రతే ్యకంగా పిలిపించిన వడ్డెలు ప్రతే ్యక పూజలు చేసారు. గుడి మెలిగే ఘట్టంతో మొదటిరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. పూజారులు తాటి సుధాకర్, పెనక లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో సారాలమ్మ పండుగ పూజలు జరపగా కార్యక్రమాల్లో సర్పంచ్ పెనక రాంమూర్తి, నిర్వాహకులు తాటి శ్రీను, పెనక దేవేందర్, పెనక నాగయ్య, సోలం సాగర్, మూతి లక్ష్మయ్య, పెనక రవి తదితరులు పాల్గొన్నారు.





# గూడూరులో ఆద్యాత్మిక సందడి

## ప్రారంభమైన శివరాత్రి వేడుకలు



**గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

శివనామస్మరణతో గురువారం గూడూరు పట్టణం తెల్లవారింది. పట్టణమంతా పరమేశ్వరుడి భక్తి కీర్తనలు, వేదమంత్రాలతో మారుమోగిపోయింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురసక్కరించుకొని మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఉత్తవాల నేపథ్యంలో గుడి ప్రాంగణంతో పాటు పట్టణమంతా కాషాయ జెండాలతో నింపారు. ప్రధాన వీధుల వెంట లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి భక్తి గీతాలను, పూజా కార్యక్రమాలను వినిపిస్తుండంతో పట ్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉత్సవాల తొలిరోజు కార్యక్రమంలో భాగంగా సుప్రభాత సేవతో ప్రారంభించి వేదపారాయణం చేసారు. మహా గణపతి పూజ, పుణ్యాహావచనం, పంచగవ్యప్రాశనం, అఖండ ప్రజ్వలన, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, గణపతి, రుద్ర హోమాలు, మంత్రపుష్ప ఆరాధనలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో ఇందుకొరకు ఏర్పాట్లు చేసి పూజలు నిర్వహించారు. తీర్థప్రసాద వితరణతో పాటు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కాగా ఈనెల 17న కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. గురువారం నాటి కార్యక్రమాల్లో ఆలయ కమిటి ప్రతినిధులతో పాటు పలువురు భక్తులు పాలుపంచుకున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కామల్ల ఐలన్న



**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 16:**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రవిందర్ కూతురు సృజన వివాహం నగరంలోని ఓ గుడారాల మందిరంలో బుధవారం జరిగింది. ఈ వేడుకలకు బిఎస్ఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని నూతన వధూవరులను అశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ఐలన్నతో పాటు బిఎస్ఆర్కెఎస్ రాష్ట్ర నాయకులు జిల్లాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**ప్రభాతవార్తపోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ జిల్లా చింతల్ ప్రాంతంలోని కెవి స్కూల్‌లో సైన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫేయిర్‌కు హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సరదాగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఇలాంటి విద్యార్థుల చేతుల్లో ఉందని, వారిలో ఉన్న విజ్ఞాన నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమం ఎంతగానో దోహన పదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దయాకర్‌రావు భూకబ్జాకోరు..



(మొదటి పేజీ తరువాయి..)

ఈయనకు నిజంగా దయ ఉంటే పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమీషన్‌ల కోసమే ప్రాజెక్టులను ఆపిన మూర్ఖుడు ఎర్రబెల్లి అయి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యే ఆస్తులు గుర్తురులో 200ఎకరాలలో పామాయిల్ తోటలు వేశాడు. కంతాయపాలెంలో 300ఎకరాలు, సన్నూరులో 100ఎకరాలు, పెరికవేడులో 80ఎకరాలు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయన్ని ఆమె ప్రశ్నించారు. ఎవరికి అయింది బంగారు తెలంగాణ ఒక్క బి ఆర్ఎస్ నాయకులకు మాత్రమే బంగారుతెలంగాణ అయిందని ధ్వజమెత్తారు. ప్రజాప్రస్థావన యాత్రకు వస్తే మీ పెన్షన్‌లు, దళితబంధు రావని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పథకాలని నువ్వు ఆపుతావ్ మీకు అధికారమథం తలకెక్కిందని అన్నారు. టిడిపిలో నువ్వు ఉన్నప్పుడు కేసీఆర్‌ని బండబూతులు తిట్టావ్ కదా ఇప్పుడు ఎలా కొమ్ముకాస్తున్నావని ఎద్దేవా చేశారు. తొర్రూరు డివిజన్‌కేంద్రంలో కనీసం 100పడకల ఆసుపత్రి కూడా ఇప్పియలేని అసమర్థుడు ఎర్రబెల్లి అని అన్నారు. ఈ మంత్రిగారు ఒ మహిళా ఎంపిడివోను పట్టుకొని బాగా ఊపుతున్నావు అన్నాడని ఇతనికి మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో ఇక్కడే అర్థమవుతుందని అన్నారు. సర్పంచ్‌లు పంచాయతీ నిధులు అడిగితే లేవని ఖాళీ బీరు సీసాలు అమ్ముకొని నడపండని అన్నారు. ఐదవ తరగతి కూడా పాస్‌కాని ఎర్రబెల్లి మంత్రి ఎలా అయ్యాడని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రసమితి అనే పెరును తీసివేసి బిఆర్ఎస్ అంటే బందిపోటు రాష్ట్రంగా పెరును మార్చుకున్నారన్నారు. ఇప్పటికి ఇంకా జైతెలంగాణ అని కూడా అనలేని దుర్మార్గుడు అని అన్నారు. రాష్ట్రంలో ఫీజురియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో సిఎం కేసిఆర్ చెలగాటం ఆడుతున్నారన్నారు. కేవలం ప్రజాసమస్యలకై కోట్లాడిన పార్టీ ఉందంటే అది ఒక్క వైఎస్సార్‌సిపి పార్టీనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# నేరుగా వరి విత్తే విధానంతో ఖర్చు తక్కువ

## జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్



**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

నేరుగా వరి విత్తే విధానంతో రైతులకు ఖర్చు తక్కువగా వస్తుందని, అలాగే దిగుబడి కూడా వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామ శివారులోని వరి పంటలను గురువారం ఏఓ సంతోష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు నారుమడి వేయకుండా ప్రధాన పొలంలో నేరుగా వరి విత్తడం వలన రైతులకు కూలీల ఖర్చు తక్కువ కావడమే గాక పంట కాలం తగ్గుతుందని తెలిపారు. వరిలో కాండం తొలిచే పురుగు వస్తుందని దీని నివారణకు కార్పస్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరాంత్రిపోర్ 60 గ్రాములు ఎకరాకు లేదా గుళికల రూపంలో ఎకరాకు 4 కిలోలు వాడి నివారించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంతోష్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పేదల జీవితాల్లో కాంతి వెలుగులు

**ఖిలావరంగల్, జనవరి 19, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ 36వ డివిజన్ చింతల్ లోని కమ్యూనిటీ హాల్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రేటర్ వరంగల్‌మహానగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పేదల కష్టసుఖాలు తెలిసిన నాయకుడిగా, పేదవారికి ముఖ్యంగా ఉచిత వైద్యం విద్య అందించాలనే సంకల్పంతో కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ మసూద్, డివిజన్ ప్రెసిడెంట్ ఎల్పుగొండ యాకయ్య, కో ఆర్డినేటర్ సంపత్ రెడ్డి, ఆఫీసర్ రాజునాయక్, డాక్టర్లు మోహన్, దిలీప్, ఆర్‌పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ముఖ్య నాయకులు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కాలాన్ని మళ్లీ ముదుంచడం నరేంద్రునికి సాధ్యం

## కేసిఆర్ జన్మదినం తూర్పులో పర్వదినం 2వ రోజు

## నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలంగాణ ధూంధాం




**ప్రభాతవార్త పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మేయర్ హాజరై కేసిఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్రాన్ని అబ్బురపరిచేలా జరుగుతున్నాయని కితాబు ఇచ్చిన విషయం తెలిసిందే. గురువారం ఈ వేడుకలకు హాజరైన మాజీ కూడా చైర్మన్ మఱ యాదవరెడ్డి, కళాత్మకంగా కళ్లకు కట్టినట్టుగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరిని ఎమ్మెల్యే నరేందర్‌తో కలిసి వీరు వీక్షించారు. గ్యాలరీలోఎ ఫోటోలు వీక్షిస్తున్నంత సేపు ఎమ్మెల్యే కూడా చైర్మన్ ఉద్యమంలో ఆనాడు పడ్డ శ్రమ, ఆ పోరాటాన్ని గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధి ప్రధాన కేసిఆర్ జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం గొప్పగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం ఉద్యమ స్పూర్తితో ప్రజలకు అర్థమయ్యేలా ముఖ్యమంత్రి ఉద్యమ చరిత్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఉట్టిపడేలా ఫోటో ఎగ్జిబీషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ ఇంత గొప్పగా ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం అనిత సాధ్యమని అన్నారు. ప్రతి సంవత్సరం సరికొత్త ఆలోచనలతో వేడుకలను నరేందర్ నిర్వహిస్తున్నాడని ఇలా ఉద్యమ పోరాట ప్రతిమ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో చూపించాలనే ఆలోచన రావడం నరేందర్ గొప్పతనమన్నారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలు ఎదుర్కొన్న సందర్భంలోని ఈ ఛాయాచిత్రాలను వీక్షిస్తున్నంత సేపు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకన్నామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నరేందర్ నడిపిస్తున్నాడని భవిష్యత్తు అంతా నరేందర్‌దే అని మఱ్రి అన్నారు. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమాలు జబర్ధస్త్ టీం కురిపించిన నవ్వుల జల్లులు, చిన్నారుల కళాత్మక నృత్యాలు, తెలంగాణ సంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన శీర్షికలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొని జనసంద్రంతో అజంజాహి మైదానం కిక్కిరిసిపోయింది.







## నూతన వదూవరులకు ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపిక



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండలం కౌకొండ గ్రామం ఎండి గౌరి కాలియా దంపతుల పుత్రిక సామియా బేగం వివాహానికి మరియు అదే గ్రామంలోని మేకల ఇందిరా–పోచయ్య కుమారుడు మేకల కిరణ్–భార్గవి రిసెప్షన్ ఫంక్షన్‌కు పరకాల నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హాజరయి నూతన వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి ఇనుగాల చారిటబుల్ ట్రస్టు నుండి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగాలతో పాటు నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు, గ్రామ కమిటి అద్యక్షుడు మేకల చిరంజీవి , పేర్వాల భాస్కర్‌రావు, నాయకులు నవీన్, ఈర్ల చిన్ని, చందుపట్ల రాజిరెడ్డి, దేవ్ రామేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ గారడి మాటలు ఇక తెలంగాణలో చెల్లవు

### రాష్ట్ర ప్రజల సంక్షేమం పక్కన పెట్టి దేశ పర్యటన అభివృద్ధి పేరుతో రాష్ట్రంలో దోచుకోవడం దాచుకోవడమే తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 16:**
ఎన్నికలు రాగానే గారడి మాటలు చెప్పి తిరిగి అధికారంలోకి రావాలని టిఆరెస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినంత ఈజీగా పార్టీని మాటలను మార్చినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం 24వ డివిజన్ పరిధిలో శక్తి కేంద్రం ఇంచార్జి ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు, ఈ సంధర్బంగా ఆయన కాలని ప్రజలతో మాట్లాడుతూ తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని ఇంచార్జీలకు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేతో పాటు అనుచరులు కార్పోరేటర్ల అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నంద కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మార్టిన్ లూథర్, ప్రచార కార్యదర్శి భైరి శ్యాం, ఆకారపు మోహన్, సమన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పోరేటర్

**పోచమ్మమైదాన్, జనవరి 19, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని 26వ డివిజన్‌కార్పొరేటర్ బాలిన సురేష్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి వెలుగు వైద్య శిభిరంలో స్థానిక ప్రజలకు కంటి పరీక్షలు చేయించి కంటి అద్దాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎలకంటి సతీష్, డివిజన్ ప్రెసిడెంట్ సోమరాతి విజయ్ భారత్, కూచన క్రాంతి కుమార్, కంటి వెలుగు క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ రజితదేవి, ఏఈ ఎండీ హబీబుద్దీన్, ఎండీ మసూద్ అలీ హెల్త్ సూపర్వైజర్ ఆర్ అరుణ, ఎ. మంగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఆర్‌పీలు అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి మీకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు వచ్చిందా...

(మొదటి పేజీ తరువాయి..)
హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకున్న ఆయన క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డేరాల్లో బస చేసి గురువారం ఉదయం మల్లన్న సన్నిధిలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రాలు బహూరించి తీర్ధప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ఉత్తరం గేట్ నుండి పాదయాత్ర మొదలైంది. ఐనవోలు, పెరుమాండ్లగూడెం, పంతిని గ్రామాల్లో డప్పుచప్పుళ్లు, డీజే నడుమ కోలటాలతో మహిళలు ఆయనకి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తారని భావించిన కాంగ్రెస్ కార్యకర్తలు శుభ్రం చేయగా రేవంత్‌రెడ్డి చూసి చూడనట్టుగా ముందుకు వెళ్లిపోవడంతో కార్యకర్తలు ఒకింత నిరాశకు గురి కావడంతో పాటు చర్చంశనీయమైంది. ఐనవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ ఐలయ్యతో కాసేపు ముచ్చటించారు. కరెంట్ కోతలతో పంటలు పారిందే మళ్లీ పారి రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేస్తూ ప్రతి రోజు రాత్రి సమయంలో కాకుండా పగలు కరెంట్ ఇస్తే వారికి అనుకూలంగా ఉంటుందని సూచించారు. తెలంగాణలో రాత్రి వేళల్లో వ్యవసాయం చేసే పరిస్దితి లేదని రోజుకు కనీసం 9గంటల కరెంట్ పగలు ఇస్తే రైతులు వినియోగించుకొని మిగిత సమయంలో వేరే పనులు చూసుకుంటారన్నారు. కరెంట్ కోతల వల్ల రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు పెట్టుకుంటే విద్యుత్ అధికారులు వాటిని తీసుకెళ్తున్నారన్నారు. అలాగే ఇళల్లో కిరాయికి తీసుకున్న వారు యజమానికి చెప్పకుండా వేరే చోటకు వెళ్తే అట్టి కరెంట్ బిల్లును యజమాని వద్ద వసూలు చేయవద్దని సూచించారు. ఇవన్నీ సరిదిద్దడానికి అవకాశం ఉన్న అంశాలని పై అధికారులకు నివేదిక పంపాలని సూచించారు. రైతులు బరిగెల ఐలయ్య, నర్సయ్యల ఎండిపోయిన మొక్కజొన్న చేను వద్ద ఆగిన ఆయన వారికి ఉన్న వ్యవసాయ భూమి వివరాలు అడిగి తెలుకున్నారు. బరిగెల ఐలయ్యకు 30గుంటల భూమికి 4గుంటలు పట్టా కాగా మిగిలిన భూమి కాలేదని పాత పాసుపుస్తకం చూపించిన చేస్తాలేరని వివరించారు. అలాగే కరెంట్ కోతల వల్ల పంట చేనులు ఎండిపోతున్నాయని రైతులు చెప్పగా తొమ్మిది ఏళ్ల వ్యవసాయానికి ఇచ్చిన కరెంట్‌కు 20కోట్ల అప్పు కాగా ఇంటి నుండి ఏసిడీ పేరుతో కేసీఆర్ వసూళ్లకు పాల్పడుతున్నారని అందుకే ఇవన్నీ కష్టాలు తీరడానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. పెరుమాండ్లగూడెం గ్రామంలో ప్రజలు 2008 సంవత్సరంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలే ఉనా న్నయని మళ్లీ ఎవరూ ఇవ్వలేదని, అంతేకుండా ల్యాండ్ పూలింగ్‌తో తమ భూములు కోల్పోతామని జిల్లా చంద్రమ్మతో పాటు మరికొందరు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన ఎమె మ్మెల్యే అరూరి రమేష్ ఉద్యోగం ఉడగొడితే మీ పిల్లలకు కొలువులు, భూములు వస్తాయని వ్యాఖా ్యనించారు. అంతేకాకుండా పెరుమాండ్లగూడెం రైతు మొక్కజొన్న పంటను హార్వెస్టర్‌తో నూర్పిడి చేశారు. కాగా యాత్ర మొదలైనప్పటి నుండి ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలను రేవంత్‌రెడ్డికి చెప్పుకుందామని వస్తే బౌన్సర్లు అతిగా అత్యుత్సాహం చూపారు. భారీ బందోబస్తు నడుమ యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉప అధ్యక్షులు మల్లు రవి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టిపిసిసి సెక్రటరీ ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్, నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, అధికార ప్రతినిధి కొత్తూరి సునిల్, ఎస్సీసెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రావు, పైండ్ల సంపత్, అరూరి అశోక్, సంపత్, యాదగిరి, చిరంజీవి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కొండాపూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

చిల్పూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త : మండలంలోని కొండాపూర్‌గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా కంటివెలుగు శిబిరాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ లోడెం రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కేసీఆర్ కంఇవెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద కంటిపరీక్షల కార్యక్రమాన్ని చేపట్టలేదని, కేవలం ఒక తెలంగాణలోనే కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యోనారాయణ హరి అంటే వైద్యుడు దేవుడితో సమానం అని అర్థం కావున వైద్యవృత్తిలో పనిచేసే మనందరికి హ్యూమానిటి అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత బాలరాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లన్న, ఐలమ్మ, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, లింగంపల్లి ఎంపీటీసీ కంకటి రవి, గాలిప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



**- డబుల్ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..:**

మండలంలోని చిన్నపెండ్యాల నుంచి కొండాపూర్ వరకు డబుల్‌రోడ్డు పనులను ఎమ్మెల్యే రాజయ్య పర్యవేక్షించారు. వచ్చివెళ్లే వాహనాలకు రోడ్డు వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ఉండాలని కోరారు. కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, సోషల్‌మీడియా ఇన్‌చార్జి రంగురమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెస్‌పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

జనగామ టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా యువజన, క్రీడలశాఖ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాస్థాయి విద్యార్థినులకు చెస్ పోటీలను స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో గురువారం నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 70మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీలో ప్రథమ



బహుమతిని జనగామకుచెందిన అయోషా ఫాతిమా, ద్వితీయ బహుమతిని నర్మెట మండలం కన్నెబోయిన గూడెంకుచెందిన కె.శ్రీజ సాధించగా వారికి సర్టిఫికెట్, మెమోంటోను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి గోపాలరావు, బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్‌రావుల చేతులమీదుగా అందచేశారు. ఈకార్యక్రమంలో వ్యాయామ దర్శకులు కిష్టయ్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గంగిశెట్టి మనోజ్‌కుమార్, పగిడిపాటి సుశీల, మంగళంపల్లి రవి కుమార్, సంఘ రమాదేవి, కొదురుపాక సంగీత, మాధురి, బత్తుల మాధవి, నాగరాజు, బండారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# టీఎన్‌జీవో, ఎంప్లాయిస్ జాక్ ఆధ్వర్యంలో నిరసన



జనగామ టౌన్, ఫిబ్రవరి16ప్రభాతవార్త : జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను జనగామ జిల్లా టీఎన్‌జీవో యూనియన్ ప్రెసిడెంట్ అండ్ ఎంప్లాయీస్ జాక్ చైర్మన్ ఖాజాషరీఫ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి కార్యాలయ సిబ్బంది నదీమ్, శ్రీధర్, గోవర్ధన్‌లాల్, జనగామ జిల్లా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ అధ్యక్షుడు రాజేష్, కె.ప్రవీణ్, టి.రాజేశ్వర్, కె.సంపత్, ఎ.రమేష్, ఆర్.సహదేవ్, రాంప్రసాద్, డాక్టర్ దివ్య, స్టాఫ్‌నర్సులు ఇందిర, స్వరూపరాణి, వెంకటలక్ష్మి, స్వప్న, వైద్యసిబ్బంది కలెక్టర్ శివలింగయ్యకు మద్దతు నిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

జిల్లా కలెక్టర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సీపీఎం నాయకులు జనగామ జిల్లా కలెక్టర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్‌జీవోస్ ఘన్‌పూర్ డివిజన్ అధ్యక్షులు కె.జగదీష్, సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రాజనర్సయ్య అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద వారు ధర్నా చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం నాయకుల వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సహాయ నిరాకరణ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్‌నాయకులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుచేయడం లేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ విమర్శించారు. గురువారం మండలంలోని కొండాపూర్‌లో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమానికి మండలపార్టీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా దొంగరి మహేందర్, రాజశేఖర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంకేసీఆర్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాడని రైతులకు ఉచిత ఎరువులు, 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి రోజుకు కనీసం 8గంటల విద్యుత్‌కూడా ఇవ్వడం లేదన్నారు. నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు రాష్ట్రంలో బీజేపీకి ప్రతీ ఒక్కరు ఓటువేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, రామారావు, శ్రీనివాస్, రాజు, రవి, ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



జఫర్‌గడ్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని గ్రామసర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో ఎన్నారై ఈజీఎస్ నిధులకింద 30లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మరో 30లక్షలతో త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని 24లక్షలతో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వార్డుసభ్యులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## మంత్రి దయాకర్‌రావుపై రేవంత్‌రెడ్డి విమర్శలు తగదు

పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :



అభివృద్ధి ప్రధాత రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టీపీసీసీ అధ్య క్షులు రేవంత్‌రెడ్డి విమర్శలు చేయడం అర్థరహితమని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ విమర్శించారు. గురువారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిది హాత్ సే మాత్ జోడో యాత్ర కాదని దొంగల యాత్రలా ఉందని విమర్శించారు. సుదీర్ఘమైన నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న మనసున్న దయన్నమీద మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదన్నారు. సమావేశంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీకో ఆప్షన్ సభ్యుడు మదారన, మార్కెటన కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్ వి.యాకాంతరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు డైరెక్షన్‌లో టీపీసీసీ రేవంత్‌రెడ్డి

జనగామ, ఫిబ్రవరి16ప్రభాతవార్త :



టీపీసీసీ రేవంత్‌రెడ్డి చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తు న్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి పిచ్చికుక్క కరిచినట్లుగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకవస్తున్న మంత్రి దయాకర్‌రావుపై మాట్లాడిన మాటల్లో ఏమాత్రం వాస్తవాలు లేవని, రేవంత్‌రెడ్డి టీడీపీకి చెందిన మనిషి అని, కాంగ్రెస్ నాయకుడిగా ఉండి టీడీపీ పార్టీ గురించి మాట్లాడటం ఏమిటన్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నా చంద్రబాబు డైరెక్షన్‌లో టీపీసీసీ పదవిని కొనసాగిస్తున్నారని స్పష్టంగా కనబడుతుందని ఆరోపించారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాల అధునాతన హంగులతో అభివృద్ధి చెందుతుంటే కమిషన్లకు కక్కుర్తి అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటుకేసులో దొరికి జైలుకు వెళ్లిన ఘటన గుర్తుకుందా అని, గత చరిత్ర తిరగేసుకుని చూసుకోవాలన్నారు. పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావుపై చేసిన ఆరోపణలు నిరూపించి మొగోడివైతే ఇదే కాంగ్రెస్‌లో పాలకుర్తి టికెట్ తెచ్చుకుని గెలుపొంది చూపించాలని రేవంత్‌రెడ్డికి పాగాల సంపత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఇకనుంచి అయినా ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్, జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బాల్దె విజయసిద్దిలింగం, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయ కార్యనిర్వాహకులు డాక్టర్ సుల్తాన్‌రాజు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సభ విజయవంతానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు

పాలకుర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం నుంచి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తా వరకు జరిగిన హాత్ సేహాత్ జోడో అభియాన్ యాత్రలో భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. సమావేశంలోరాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# బిజేపి గెలుపుతోనే మంథని నియోజకవర్గ మార్పు సాధ్యం

## -ప్రజా చైతన్య యాత్రలో బిజేపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి



*మల్హర్‌రావు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

బిజేపి గెలుపుతోనే మంథని నియోజకవర్గంలో మార్పు మొదలవుతుందని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజా చైతన్య యాత్ర ఎనిమిదవ రోజులో భాగంగా మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి, రుద్రారం, ఎడ్లపల్లి, కొండంపేట తదితర గ్రామాల్లో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రజలతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సునీల్‌రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కేసిఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పకోవడం తప్ప నియోజకవర్గానికి ఒరిగేందేమి లేదని, ఈప్రాంతంలో ఎన్ని ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీరు అందించారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు చేసిన లాభం శూన్యమన్నారు. విలువైన పంట భూములను దారదత్తం చేసిన రైతులు నిరుపేదలుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచర్ల ఓసిపిలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయంగా నష్టపరిహారంగా చెల్లించకుండా తీరని అన్యాయం చేశారని అన్నారు. పక్క రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తే కేసిఆర్ ప్రభుత్వంలో పోడు పేరిట రైతులను మోసం చేస్తున్నాని మండిపడ్డారు. పోడు భూములకు పట్టాలు ఇస్తానన్న కేసిఆర్ మాటలు నీటిమూటలుగా మారాయని ఎద్దేవా చేశారు. తాడిచర్ల నిర్వాసితులందరికీ పునరావాస స్తలాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మహాముత్తారం మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, నిరంజన్, యాత్ర సహ ప్రముఖ్ దుర్గం తిరుపతి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, కిసాన్ మెర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, యువజన నాయకులు శ్రీనివాస్, ఇండ్ల అశోక్, సభావత్ నాగరాజ్, రాజేశ్వరరావు, అంగజాల సంజీవ్, కంబాల శ్రీకాంత్, వేముల సంపత్, గట్టయ్య, నూకల మహేందర్, అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

### -వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

*టేకుమట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని టేకుమట్ల మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో మొక్కజొన్న సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటలో పొటాష్ పోషక లోపం గమనించడం జరిగిందని, దీని నివారణకు రైతులందరూ పొటాషియం నైట్రేట్ (13-0-45) ను 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పైపాటుగా పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలో ప్రయోగాత్మకంగా రబీ పత్తి పంటను స్థానిక రైతు సాగు చేయగా పత్తి పంటను పరిశీలించి పత్తి పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు ఏవో సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భరత్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొండి

### -పేద విద్యార్థులకు ఆకలి తీర్చే నాయకుడు పుట్ట మధు

### -మేగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ నాయకులు

*మల్హార్ రావు, ప్రభాతవార్త*

ఈ నెల 20న పుట్ట లింగమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆద ర్వర్యంలో మంథినిలో నిర్వహించే మోగా మేళా పోస్టర్‌ను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే మెగా జాబ్ మేళాను నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జూనియర్ కళాశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మద్యాహ్న భోజానాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా నిరుపేద విద్యార్థులకు ఆకలి తీర్చడానికి కంకణం కట్టుకున్నాడని బావి తరాల కోసం మదన్న చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస్ రావు నాయకులు కోట రవి, అధికార ప్రతినిధి బండి రాజయ్య, ఎంపిటిసి సభ్యులు రావుల కల్పన మొగిలి అన్నంనేని మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్ల పంపిణి

*జఫర్‌గఢ్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*



మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల కూనూరులో పదవ తరగతి పరీక్షలు రాయబోయే 60మంది విద్యార్థులకు కోరమండల్ మన గ్రోమోర్ వరంగల్ శాఖ వారు పరీక్ష ప్యాడ్లను అందచేశారు. వరంగల్ జోనల్ మార్కెటింగన మేనేజర్ శ్రీకాంత్‌రావు, ఏరియా మేనేజరన నాగరాజు, గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లను అందచేశారు. కార్యక్రమంలో దాత పల్లెరాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, స్వరూప, రాజేందర్, అనిల్, వేణుగోపాల్, విజయశ్రీ, సీరాజ్, శంకర్, ఉమా, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అశ్వరావుపల్లి రైతులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*

కొద్దిరోజులుగా మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో శివారులో గల అశ్వరావుపల్లి రిజర్వాయర్ తూము కాలువనుంచి నీళ్ల రాక వందల ఎకరాల పంటలు ఎండిపోతుండడంతో గ్రామరైతులు ఎమ్మెల్యే రాజయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అశ్వరావుపల్లి రిజర్వాయర్ తూముకాలువ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించి అక్కడి రైతులను తూమునుంచి నీళ్ల ఎందుకు రావడం లేదనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఏపీ నుంచి గజ ఈతగాళ్లను రప్పించి భూములలో ఇరుక్కుపోయిన చెత్తను, రాళ్లను తొలగింపచేయించారు. దీంతో నీళ్ల యధావిధగా పంటపొలాలకు వెళ్లుతుండడంతో గ్రామరైతులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ పనులు జరుగుతున్న క్రమంలో గురువారం ఎమ్మెల్యే రాజయ్య స్వయంగా అక్కడే ఉండి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్యకు గ్రామరైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన బోయినపల్లి వినోద్‌కుమార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్, గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్ గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల పూర్వపరాలను, చారిత్రక ప్రాధాన్యతను, కళాశాలలో చేపడుతున్న బోధన పరిశోధన, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలు ఇతర పోటీపరీక్షలకు శిక్షణ తరగతులు చేపడుతున్న చర్యలను వారికి వివరించారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని, ఈ కళాశాలలో చదువుకోవడం ఒక అదృష్టంగా భావించేవారని ఆయన అన్నారు. వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల అంటే తెలువని వారు ఉండరని, చారిత్రాత్మకంగా కళాశాలకు మంచి పేరు ఉందని, 95సంవత్సరాలు చరిత్ర కలిగిన ఇంత గొప్ప కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వరరావు, వైస్‌ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, కళాశాల సహాయక రిజిష్టర్ డాక్టర్ నరసింహారావు, మంద శ్రీనివాస్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*

కాజీపేట సర్కిల్‌లోని కనకదుర్గ కాలనీలో పాత మహతి స్కూల్ ఆవరణంలో నిర్మస్తున్న ఎటర్నియా అపార్ట్‌మెంట్స్ పర్మీషన్ రద్దుచేసినందుకు గాను కాలనీవాసులు వరంగల్ మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అపార్ట్‌మెంట్ స్థలము పలుకోర్టు వివాదాలలో ఉన్నందున కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు విచారణ జరిపి పర్మీషన్ రద్దుచేసినందుకు కాలనీవాసులు అడ్వకేట్ హేమ సుందర్‌రెడ్డి, ఆచార్యఎం.అశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, నరసింహస్వామి, దేవేందర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 19మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో 19మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## ఈనెల 22,23 తేదీల్లో ఐఎన్‌టియుసి జాతీయ సదస్సు

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఐఎన్‌టియుసి జాతీయ సదస్సు ఫిబ్రవరి 23,24 తేదీలలో డిల్లీలో నిర్వహించటం జరుగుతుందని ఆ సంఘం కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ తెలిపారు. ఈ సదస్సుకు జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంకు ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యువనేత రాహుల్‌గాంధీ హాజరు అవుతారని వెల్లడించారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలపై పోరాట ఆందోళన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సదస్సుకు సింగరేణికి చెందిన 11 ఏరియాలకు చెందిన ఐఎన్‌టియుసి నాయకులు హాజరు కానున్నారని తెలిపారు.

## టీబీజీకేఎస్ ఆద్వర్యంలో జీఎంకు వినతి పత్రం సమర్పణ

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



కెఎల్‌పి గనిలో మిస్‌ఫైర్ సంఘటన విషయంలో సాధుల ప్రకాష్‌ను డిస్మిస్‌ను రద్దు చేయాలని కోరుతూ టీబీజీకేఎస్ నాయకులు గురువారం జీఎం కార్యాలయం ముందు ధర్నా చేపట్టి జీఎంకు వినతి పత్రంను సమర్పించారు. సాదుల ప్రకాష్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడితెల సమ్మయ్య, ఏటూసి ఆగయ్య, నల్లబెల్లి సదానందం, రత్నం సమ్మిరెడ్డి, జగత్‌రావు, మిరిపాల నర్సింగరావు, గడిపె చక్రపాణి, అన్నాడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్‌లలో ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో ప్లాట్ల విషయంలో జర్నలిస్టులు 15 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టినప్పటికి పాలక ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. గురువారం దీక్షలు చేపట్టిన జర్నలిస్టుల శిభిరంకు వచ్చిన గండ్ర సత్యనారాయణరావు మద్దతు తెలిపి తమ సంఘీభావంను ప్రకటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందజేయగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం స్థానిక ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి తెలియటం లేదా అని ప్రశ్నించారు. జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్ష విషయంను టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## కంటివెలుగు శిబిరం ప్రారంభం

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 14 వార్డు జంగేడులో గురువారం కంటి వెలుగు శిభిరంను కౌన్సిలర్ దార పూలమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ దొంగల అయిలయ్య, డాక్టర్ స్వప్న, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రాజయ్య, ఏఎన్ఎం నవీన, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీలను భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులతో కలసి చెస్ ఆడి పోటీలను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బుర్ర సునిత, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు మంగళపల్లి తిరుపతి, నూనే రాజు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టిజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి, బిఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కాంపెల్లి లావణ్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో గండ్ర దంపతుల పూజలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణంలో భాగంగా నూతన ద్వారా ప్రతిష్ఠ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

మహాముత్తారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, జెడ్పిచైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా గురువారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస శిక్షకులు బోయిని శ్రావణ్ కుమార్ విద్యార్థులకు పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధమయ్యేందుకు మెలుకువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. పరీక్షల సమయంలో అధైర్యపడవద్దు అని ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరు కావాలంటూ అవగాహన కల్పించారు. ఇంటర్ డిగ్రీ తర్వాత తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యచరణ పై భరోసా కల్పించే రీతిలో శిక్షణ ఇచ్చారు. కళాశాలలో నిరుపేద విద్యార్థులకు జెడ్పిచైర్మన్ పుట్టమధు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలవచర్ల రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మార్క రాముగౌడ్, యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు బొబ్బిలి వెంకటయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గం పావని, ఉపాధ్యాయులు ధీరావత్ రాము, అబ్బోజు రాజేంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వడ్డించిన పుట్ట శైలజ

కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఐటిఐ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పుట్ట మధు సతీమణి మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ నేరుగా హాజరై భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల అధ్యక్షులు తోట జనార్ధన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బూపెళ్లి రాజు సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్ యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్ సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్య దర్శి రత్న సౌజన్య రెడ్డి, సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి పార్టీ ఉపాధ్యక్షులు గాలి సడవలి నాయకులు ధుర్కి కుమార్, బాలరాజు, మంథని పట్టణ మహిళ అధ్యక్షురాలు బుధ్ధర్తి రాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పణ

భూపాలపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న సాధుల ప్రకాష్‌ను ఉద్యోగం నుండి డిస్మిస్ చేయటంతో పాటు ఓవర్‌మెన్ శ్రీకాంత్‌ను, బత్తుల వెంకటేశ్వర్లును డీప్రమోట్ చేయటాన్ని రద్దు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గురువారం జీఎంకు వినతి పత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ సెక్రటరి మోటపలుకుల రమేష్, జీ శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, పి శ్రీనివాస్, తోట రాంచందర్, ఎం విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కంటివెలుగును న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వసంత్‌పాటిల్

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని న్యాయవాదులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వసంత్‌పాటిల్ అన్నారు. గురువారం జిల్లా వైద్యాధికారి బి.హరిష్‌రాజ్‌తో కలసి జిల్లా కోర్టు ఆవరణలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులందరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దగ్గరిచూపుకు సంబందించిన రీడింగ్ గ్లాస్‌లు వెంటనే ఇవ్వడం జరుగుతుందని, ప్రీ స్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం పడితే వారికి ఆర్డర్ ద్వారా తెప్పించబడుతుందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, తిరుపతి, డిప్యూటి డిఎంహెచ్‌వో అంబరీష, గవర్నమెంట్ ప్లీడర్ వెంకటయ్య, రవికుమార్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, కెవి రాజు, మహేందర్‌రెడ్డి, పురుషోత్తం, రుక్మద్దీన్, సుబ్బలక్ష్మి, కృష్ణ, బాలాజీ, కుమార్,రామకృష్ణ, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడితో కలసి బావను హత్యచేసిన మరదలు



*డోర్నకల్,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):*

ఈ నెల 10న డోర్నకల్ మున్సి పాలిటీ శివారు మున్నేరువాగు సమీపాన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన తెలిసిందే. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసి విచారణ చెపట్టారు. ఇది ఇలా ఉండగా గురువారం మున్సి పాలిటీ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ రమణబాబు మాట్లాడుతూ.. ప్రియునితో కలసి మరదలు బావను చంపి మున్నేరువాగు సమీపంలో వేయడం జరిగిందని పలువురిని విచారించగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. డోర్నకల్‌లోని సిగ్నల్‌తండాకు చెందిన బానోత్ జగన్ గత ఇరువై రోజుల నుండి పనులకు రావడంలేదని తెలుపగా దర్యాప్తులో అదేతండాకు చెందిన సొంత మరదలు బానోత్ సుబద్ర ఆమె ప్రియుడు ఖమ్మం జిల్లా కారెపల్లికి చెందిన భూక్య వీరన్నతో నాలుగు సంవత్సరాల నుండి అక్రమసంబంధం కొనసాగుతుంది. సొంత బావతో అక్రమ సంబంధం పెట్టుకొని నాలుగు సంవత్సరాల నుండి బావను పక్కన పెట్టి వీరన్నతో చనువుగా ఉండేది. ఈ విషయం తెలుసుకున్న బావ జగన్ మరదలును చంపుతానని బెదిరించడంతో ఆమె తన ప్రియుడు వీరన్నతో కలసి ఈ నెల 2న జగన్‌కు మద్యం త్రాగించి మత్తులో ఉండగా ప్రియునితో కలసి హతమార్చింది. వీరద్దరిపై 120బి,364, 302,201 ఆర్‌డబ్ల్యూ,34ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ జూపల్లి వెంకటరత్నం, ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుల్స్ సైదులు, దస్తగిరి, స్వాతిలు పాల్గొన్నారు.

## కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

*ఖిలా వరంగల్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*



గత కొంతకాలంగా గ్రేటర్ వరంగల్ నగరంలో పోచమ్మమైదాన్ ప్రాంతంలో స్కాలర్ జూనియర్ కళాశాల పేరుతో అనుమతి పొంది నడిపిస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి మాదవ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ.. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాకళాశాల పేరుతో అడ్మిషన్‌లకై మాయమాటలు చెప్తున్న యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఇలాగే కొనసాగితే విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కాలర్ కళాశాల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కుమార్, అజయ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

----------

## గ్రామగ్రామాన ప్రజాపంథా జెండా



*మహబూబాబాద్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేసి సీపీఐఎంఎల్ ప్రజాపంథ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లాలోని ప్రతిగ్రామంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకులు కొత్తపల్లి రవి కోరారు. గురువారం ఇందిరాగాంధీ సెంటర్‌లో ఈ నెల 22న ప్రజాపంథ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల మౌళిక సమస్యల పరిష్కారం కోసం వర్గ పోరాటాలను తీవ్రతరం చేయడానికి ప్రజాపంథ ఏర్పడిందన్నారు. వేలకోట్ల బడ్జెట్ దేశప్రజల జీవితాల్లో మౌళిక మార్పులు ఏమి తీసుకరావడంలేదని అంతిమంగా ఆ బడ్జెట్‌లో కేటాయింపులు సామ్రాజ్యవాదం బడా బుర్జువా వర్గాలకు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, పైండ్ల యాకయ్య, శ్రీకాంత్, వెంకట్, ఎస్‌కె జమీల్,వీరు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మహబూబాబాద్, ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రమ్ పథకాన్ని జిల్లాలో పనిచేస్తున్న అన్నిరంగాల అసంఘటిత రంగ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయ అధికారి ఒ.రమేష్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈఎస్ఐ, ఈపిఎఫ్, ఆదాయపన్ను కట్టేవారిని మినహాయించి విగిలిన అన్నిరంగాలలో పనిచేస్తున్న రోజువారి కూలీలు, వ్యవసాయరంగ కార్మికులు, హమాలి రోజు కూలీలు, భవననిర్మాణ కార్మికులు అందరు ఈశ్రమ్‌కార్డును ఉపయోగించుకోవాలని కోరారు.

## శాసనమండలి ఉపసభాపతికి ఘనసన్మానం



*ఖిలావరంగల్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*

ఇటీవల శాసనమండలి ఉపసభాపతిగా వరంగల్ ప్రాంతానికి చెందిన శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్‌ను ఎన్నిక చేయగా దానిలో భాగంగా గురువారం వరంగల్ నగరానికి వచ్చిన సందర్భంగా ఆయన నివాసంలో రాష్ట్ర పోపా అధ్యక్షులు శ్యామంతుల శ్రీనివాస్ సంఘం నాయకులతో కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటేటి అశోక్, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, సదానందం తదితరులు ఉన్నారు.

-బండా ప్రకాష్‌ను కలసిన ఆరెకటిక సంఘం:

గత కొద్దిరోజుల క్రితం శాసనమండలి డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను ఆరెకటిక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రావుల్‌కర్ బాలరాజు, నవీన్, ప్రవీణ్, గంగాదర్, రాజు, నరేష్, మహేష్, హరిష్, శివ, గణేష్,శివసాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*బయ్యారం ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):*

10వతరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సును మంగళవారం మండలకేంద్రంలోని కోదండరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.మండల యంఇఒ బి పూల్‌చంద్ అద్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో జిల్లా విద్యాశాఖ నుండి జిసిడిఒ. జి విజయకుమారి,మండల ప్రత్యేకఅధికారి యం లక్ష్మినారాయణలు హాజరుఅయ్యారు. పరీక్షల్లో విద్యార్థులు ఎలారాయాలి,కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఉపాధ్యాయులు సూచనలు చేశారు.ఈ సదస్సుకు జడ్‌పిఎస్ఎస్ వెంట్రాంపురం,బయ్యారం జడ్‌పిఎస్ఎస్ బాలురు బాలికలు,ఉప్పలపాడు ఇర్సు లాపురం ,కెజిబివి బయ్యారం విద్యార్థులు 160మంది పాల్గొన్నారు.ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు ఈ అవగహన సదస్సుకొనసాగినది.

### విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసిన చేతనా ఫౌండేషన్

చేతనాఫౌండేషన్ అద్వర్యంలో విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు . 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు సందర్భంగా విద్యార్థులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసిన పౌండేషన్ అద్యక్షులు వెనిగళ్ల రవి, ఉపాద్యక్షులు దొడ్డ సీతారామయ్య,సభ్యులు బొందలపాటి రమేష్,వెనిగళ్ల వెంకటేశ్వరరావులకు విద్యాశాఖ తరుపున మండల విద్యాశాఖ అదికారి ,ఉపాద్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*

వాటర్‌స్పోర్ట్స్ అకాడమి బోయినపల్లి హైద్రాబాద్ నందు 2023-24 సంవత్సరానికి 5వ తరగతి నందు ప్రవేశం కొరకు ధరఖాస్తులు కోరడం జరుగుతుందని గిరిజన సంక్షేమ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు చేసుకునే వారు 9సంవత్సరాల నుండి 11సంవత్సరాల వయసు(31.08.2022లోపు) గల అభ్యర్థులు అర్హులని పెర్కొన్నారు. 5వ తరగతి యందు కేవలం 20+20సీట్లు మాత్రమే ఉన్నాయని అట్టి సీట్లకు గిరిజన తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థులే అర్హులన్నారు. ప్రవేశం పొందువారు పూర్తిచేసిన ధరఖాస్తుతోపాటు నేరుగా సంబందిత వైద్య,ఆరోగ్య పరీక్షలు, క్రీడ ప్రతిభ పరీక్షలు ఈ నెల 25నుండి 28వరకు కొత్తగూడ మోడల్ క్రీడల పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. అట్టివారిలో 10మంది విద్యార్థులను జిల్లాయందు ఎంపికచేయడం జరుగుతుందన్నారు.

## అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి16,(ప్రభాతవార్త):*

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సామాజిక, ఆర్థిక, సాదికారిత రంగాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి పూల నర్మద గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఆన్‌లైన్ ద్వారా, మహిళా శిశుసంక్షేమశాఖ జిల్లా కార్యాలయంలో, హైద్రాబాద్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీ లోపు పేర్లను పంపించాలని కోరారు.

## ఘనంగా చండికా అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం



*పాలకుర్తి, ఫిబ్రవరి16 (ప్రభాతవార్త) :*

పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండికా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా ప్రతిష్టించారు. మంత్రి దయాకర్‌రావు, ఆయన సతీమణి ఉషా దయాకర్‌రావు హాజరై గణపతి పూజ, పుణ్యవచనం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 18న శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం చండిక అమ్మవారి ప్రతిష్ట, రుద్రహోమ సహిత శత చండీ హోమం మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ పి.సీతారాం, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్యశర్మ, కార్యనిర్వహణాధికారి రజనికుమారి, పాల్గొన్నారు.

## నమ్మకంగా ఉండి దిన దినాభివృద్ధి సాధించాలి



*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

నమ్మకంగా ఉండి దినదిన అభివృద్ధి సాధించాలని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన లోహిత జ్యూయలరీ మార్ట్‌ను ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ షాప్‌ను ఏర్పాటు చేయగా నరసింహారావు దంపతులు పొంగులేటికి తొలి బంగారాన్ని అమ్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి, గణేశుల రవి, ఆపద వెంకట రామారావు, తుమ్మలపల్లి రమేష్, సరికొండ అప్పలరాజు, అనుమోలు సర్వే, జవ్వాజి నగేష్, నరసింహారెడ్డి, మీర్జా మైబు, సరికొండ హరీష్‌రాజు, చల్లా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న అవార్డులు అందుకున్న తల్లాడ మండల వాసులు



*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

తల్లాడ మండలానికి చెందిన ఇరువురికి కరీంనగర్‌లో జరిగిన సేవా రత్న - 2023 అవార్డును కరీంనగర్ జిల్లా, మందని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తల్లాడకు చెందిన గొల్లమందల పద్మ గత మూడు సంవత్సరాల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాలకు అవార్డు అందుకోగా, గోపాలపేటకు చెందిన సామాజిక కార్యకర్తతో పాటు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న కణితి రమేష్‌బాబుకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌బాబుతో పాటు రాజు, పటేల్ పాల్గొన్నారు.



## ప్రజాభిమానం కలిగిన నాయకుడు ఎర్రబెల్లి



*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త*

ఏ ఎన్నికల్లో అయినా ప్రజాభిమానంతో ఓటమి ఎరుగని రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించేస్థాయి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి లేదని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్యతో కలసి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీలో సీనియర్‌లను పట్టించుకొని రేవంత్‌రెడ్డి ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీ నాశనం కావడం ఖాయం అని, మచ్చలేని నాయకునిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో నాయకులు లింగాల వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు మాలోతు కాలునాయక్,సురేష్ నాయక్, అంకుశ్ కొమురయ్య, శ్రీనివాస్, శంకర్, అనిల్,స్వామి, రమేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న కంటివెలుగు



*తొర్రూరు రూరల్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

కంటిచూపుతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని సోమారం గ్రామశివారు కుంటతండాలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటివెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్యసిబ్బందికి సూచించారు. రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, సర్పంచ్ బానోతు యాకమ్మకిషన్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకన్న, వైద్యులు హరికిషన్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఎఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నాం

# తొర్రూరు వార్త

## పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



*నెల్లికుదురు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త*

మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం గురువారం నిర్వహించినట్లు పాఠశాల ఎచ్ఎం అడుప కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....పాఠశాల విద్యార్థులు ఒక్కరోజు పాఠశాల భోదనతోపాటు పాలనపరమైన బాద్యతలు చేపట్టి అద్భుతంగా తమతమ నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు.స్వయం పరిపాలన దినోత్సవంను పురష్కరించుకుని తమ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల చైర్మెన్ జల్లె రమేష్, ఎంపిటీసి వేశాల క్రిష్ణయ్యలు ముఖ్య అతిధిలుగా విచ్చేసి ప్రసంగించారన్నారు.కాగ ఒక్కరోజు విదులు నిర్వహించిన విద్యార్థులు డిఈఓగా కమటం ఇందు, ఎంఈఓగా బానోతు అనీల్, ఎచ్ఎంగా గద్దోజు నీలేష్, పిఈటిగా దినేష్, ఉపాధ్యాయులుగా స్రావిక, నీరజ్, సంతోష్, ప్రవస్తి, శ్రీను,లాస్య, భానుప్రసాద్, విజయ్ కుమార్, సత్యనారాయణ, కీర్తన, మంజుల, విద్యా కమిటీ కోఆప్షన్ సభ్యులు చల్లమల్ల వెంకటేశ్వర్లు, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

## రూం లేకున్నా సిట్టింగ్ దందా

*నెల్లికుదురు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని విఘ్నేశ్వర బ్రాండిషాపుకు పర్మిట్ రూం లేకున్నా సిట్టింగ్ దందాతో,రిటేల్ అమ్మకాలు కాకుండా హోల్‌సెల్ అమ్మకాలు చేస్తూ వినియోగదారులకు ఇబ్బందులకు గురుచేస్తున్నారని మండల కేంద్రానికి చెందిన పౌరుడు పులి సాంబయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ......హోల్‌సెల్‌గా బెల్టుషాపులకు మందును సరఫరా చేయడమే ధ్యేయంగా, బ్రాండిషాపులో ఐబి క్వాటర్,రాయల్‌స్టాగ్ క్వాటర్, లైట్‌బీర్లు,ఇలా ఏది అడిగిన షాపులో లేదంటూ షాపుల్లో వినియోగదారులకు విక్రయించకుండా నేరుగా పక్కకు తరలిస్తున్నారన్నారు.పర్మిట్ రూం లేకున్నా సిట్టింగ్ దందాను కొనసాగిస్తున్నారని,ఈ విషయంపై తొర్రూరు ఎక్సైజ్ అధికారిని తెలిపినా ప్రయోజం లేదని, మామువ్మలతో అధికారులు సైతం సిట్టింగ్ ఉన్నా లేకున్నా, అధిక దరలకు బెల్టుషాపులకు తరలిస్తున్న పట్టించుకోవడం లేదని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి వినియోగదారులను నష్టపరుస్తున్న విఘ్నేశ్వర నిర్వాహాకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాజరాజేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

*నర్సింహులపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



నేటి నుండి 19 వరకు రాజరాజేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు బాద్యులు అన్నావజ్జల సూర్యప్రకాష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మహాశివరాత్రిని పురష్కరించుకుని రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహోత్సవాల్లో బాగంగా మొదటి రోజు కలశస్థాపన, గణపతి పూజతోపాలు పలు పూజలు, 2వ రోజు మహా శివరాత్రిరోజు అభిషేకములు, అర్చనలు, పూర్ణహూతి రాత్రి 8గంటలకు శివ కళ్యాణం, 12గంటల అనంతరం లింగోద్భవన కాలంలో 35సుకంద ద్రవ్యాలతో 108 కలశాలతో వేదమంత్రాల మద్య స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ' డబుల్ బెడ్ రూమ్ ' ఇళ్లు గృహ ప్రవేశాలు

*సత్తుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*

పేదవాడి ఇంటి కళ సాకారం కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సత్తుపల్లిలో పూర్తి చేసుకొని నేడు (శుక్రవారం) లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయడానికి సిద్ధమైయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా రూ. 5 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించిన 96 నూనత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులతో శుక్రవారం లాంఛనంగా గృహ ప్రవేశాలు చేయనున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, తదితర అధికారుల ఆధ్వర్యంలో లాటరీ



పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన 96 మంది లబ్దిదారులు నేడు ఉదయం 10. గం॥ లకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి లబ్దిదారులచే గృహ ప్రవేశాలు చేయించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేర్కొంది. నేడు జరిగే ఈ గృహ ప్రవేశాలకు డబుల్ బెడ్ రూమ్ వద్ద సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకను పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టారని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంం చేయాలని క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ముఖ్యమంత్రి కేసీఆన్ జన్మదినం సందదర్భంగా శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలైన సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, తల్లాడ, కల్లూరు కేంద్రాలలో జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై అంగ రంగ వైభవంగా సీఎం జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాలలో హరితహారం కింద మొక్కలు నాటడం మరియు ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు కూడా చేపట్టాలని పార్టీ అభిమానులకు, నాయకులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

# తండ్రి పాడెమోసిన ఎంపిపి

**కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన గూడూరు ఎంపిపి సుజాత తండ్రి గుగులోతు ఈర్యా నాయక్ ఈనెల 15న మృతి చెందగా గురువారం గ్రామంలో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. తన తండ్రి మరణంతో ఎంపిపి సుజాత ఒక పక్క రోదిస్తూనే అంతిమయాత్రలో తండ్రి పాడెను తన భర్త మోతీలాల్‌తో కలిసి మోసారు. డప్పు నృత్యాలు, గంగిరెద్దుల విన్యాసాల మధ్య స్మశాన వాటిక వరకు అంతి మయాత్ర నిర్వహించి అంత్య క్రియలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, సీతామహాలక్ష్మి దంపతులు గురువారం బొల్లెపెల్లి గ్రామాన్ని సందర్శించి ఎంపిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఓదార్చి ధైర్యం చెప్పారు. ఇంకా పలువురు ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు ఎంపిపిని, కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.





# 10 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

**మూడు వాహనాలు సీజ్**

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం భవానీగడ్డ తండాలో గురువారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో పది క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకున్నట్లు తెలిపారు. అదే విధంగా అక్రమంగా నిల్వచేసి ఉంచిన 90 లీటర్ల గుడుంబాను, గుడుంబా రవాణాకు ఉపయోగిస్తున్న మూడు వాహనాలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. డ్రమ్ములలో తయారు చేసి ఉంచిన 300 లీటర్ల బెల్లం పానకం కూడా ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. సీజ్ చేసిన వాహనాల్లో ఒక అశోక్ లెలండ్ గూడ్స్ వాహనం, రెండు ద్విచక్రవాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఈ దందాకు పాల్పడుతున్న భవానిగడ్డ తండాకు చెందిన నూనావత్ కిషన్, నూనావత్‌రాము, నూనావత్ వీరు, ఇప్పల్‌తండాకు చెందిన దారావత్ లచ్చిరాం, కున్సోతుతండాకు చెందిన కున్సోతు మంజుల, భూక్య సురేష్, గూడ్స్ వాహనం డ్రైవర్ ఇరుగదిండ్ల నాగయ్యలపై కేసులు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జయశ్రీ, కానిస్టేబుళ్లు సుధాకర్, వెంకన్న, యుగంధర్, దేవేందర్‌లు పాల్గొన్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు.



# వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధులై సమర్థవంతంగా రాయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు కోరారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు స్థానిక బాలుర హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్షలను ఏ విధంగా ఎదుర్కోవాలన్నదానిపై మార్గ నిర్దేశనం చేసారు. పరీక్షలంటే ఎంతమాత్రం భయం వద్దని , ప్రణాళికా బద్ధంగా చదువుకొని పరీక్షలకు హాజరు కావాలని కోరారు. రాసే సబ్జక్టులపై పూర్తి అవగాహన కలిగించుకొని ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురి కాకుండా పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన మెడిటేషన్ల గురించి ఈ శిబిరంలో వివరించారు. కార్యక్రమంలో ఎమ్మీఓ శ్రీదేవి, హెచ్ఎంలు భిక్షపతి, హనుమంతరావు, సిఆర్‌పిలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు శ్రీలత, సురేష్, మహబూబీ, రామ్మోహన్, సంపత్, చంద్రశేఖర్‌లు తమతమ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు, వాటికి జవాబులు రాసే విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు.

## టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో టిఆర్ఎస్‌వి ముస్తాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ జీవిత చరిత్ర, ముఖ్యంగా రాజకీయ ప్రస్థానం, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర, ముఖ్యమంత్రిగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతి విద్యానిలయంలో ఉత్తమ రచనలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ బహుమతులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి బహుమతులను అందజేస్తామని టిఆర్ ఎస్‌వి మండలశాఖ అధ్యక్షుడు ఎండీ నవాబ్ తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



ప్రస్తుత ప్రమోషన్ షెడ్యూల్‌లో పండితులకు పదోన్నతులు నిలిపినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తంగళపల్లి మండలంలోని నేరెళ్ళ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో హిందీ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో గురువారం నిరసన తెలిపారు. ఈ మేరకు గత 13 సంవత్సరాలుగా ప్రమోషన్స్ లేకుండా విసిగి వేసారిపోయిన హిందీ ఉపాధ్యాయులకు ఈసారైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పండితులకు ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## తునికాకు కట్టకు రూ.5లు చెల్లించాలి

గూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఈ సీజన్‌లో తునికాకు సేకరణలో భాగంగా కూలీలకు ప్రతి 50 ఆకుల కట్టకు రూ.5లు చెల్లించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య డిమాండ్ చేసారు. గూడూరులో గురువారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీప్రాంతంలోని ఆదివాసీలకు తునికాకు సేకరణలో కూడా అన్యాయం జరుగుతున్నదన్నారు. తునికాకు సేకరణ కాంట్రాక్టర్లు తమ జేబులు నింపుకోవడం కొరకు కూలీలుగా ఉన్న ఆదివాసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్‌ను కూడా చెల్లించకుండా చాలా సంవత్సరాలుగా మోసం చేస్తున్నారన్నారు. తునికాకు సేకరణలో గాయపడిన కూలీలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తునికిమొదెం కొట్టడానికి రోజుకు రూ.500 చెల్లించాలని డిమాండ్ చేసారు. తునికాకు సేకరణ సందర్భంగా కూలీలకు అడవిలో నీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. విశ సర్పాల బారిన పడి గాయపడితే చికిత్స నిమిత్తం వారికి వెంటనే రూ.50వేలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లకీసేవ



చందుర్తి, ప్రభాతవార్త :

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శివస్వాములు గురువారం పల్లకీసేవ(సావ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిలో శివనామ స్మరణతో, డిజె సౌండ్స్‌తో ఊరేగించారు. గ్రామంలో ఊరేగిన శివుడికి భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోరుగాయ కమలాకర్, శివ స్వాములు పాకిడే శ్రీకాంత్, పడమటి మల్లేశం, కుసుంబ కృష్ణస్వామి, బోరగాయ ప్రవీణ్, స్వామి, మెరుపుల గంగాధర్, చింతలపల్లి మునీందర్‌రెడ్డి, కొండ లక్ష్మణ్, చిగుర్ల మల్లయ్య, కోరె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరి ఏనోష్ తన జన్మదినం సందర్భంగా బుధవారం తను చదువుకున్న పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఏనోష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కురవి వీరన్నజాతరకు సర్వం సిద్ధం

### జాతరకు ఏర్పాట్లు పూర్తి
### భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు

**కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కళ్యాణమండపం వద్ద బారికెడ్లు ఏర్పాటు చేశారు.

**కురవి క్షేత్ర మహాత్యం:**
ఉమ్మడివరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ మహబూబాబాద్ జిల్లాకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్-మరిపెడ జాతీయ ప్రదాన రహదారిపై పెద్దచెరువును అనుకొని కురవి గ్రామం కలదు. మండలకేంద్రం నందు వెలసి ఉన్న భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయం, ఉప ఆలయాలు అయిన శివాలయాలు, నాగేంద్రస్వామి ఆలయాలు కలవు. 850సంవత్సరంలో వెంగి రాజదానిగా చేసుకొని పాలించు చాలిక్యుల సామంతులైన రాష్ట్రకుట రాజైన భీమరాజు కురవి నగరంను రాజదానిగా చేసుకొని పాలించేవారు. కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్థం. వీరభద్రస్వామి ఆలయం కూడా బీమరాజు నిర్మించినట్లు ప్రతితి. ఇతని తర్వాత కాకతీయుల స్వతంత్ర రాజు ఒకటవ బేతరాజు ఆలయ జీర్ణోద్దారణ గావించినట్లు అనంతరం రెండవ బేతరాజు కురవికి ఆనుకొని ఉన్న పెద్దచెరువు తటాకం త్రవ్వినట్లు ప్రతీతి. కోరిన కోర్కెలు తీర్చే కురవి వీరన్న, భక్తుల కోర్కెలు తీర్చే ఆపద్భాంవుడు, సంతాన ప్రదాత శ్రీ భద్రకాళిసమేత వీరభద్రస్వామిగా కొలువై ఉన్నాడు. ఆలయంలో స్వామివారు పడమటిముఖమై, దశహస్తుడై, రౌద్రపరాక్రమంతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారి దక్షిణహస్తంలోని ఒక హస్తంలో ఖడ్గం, రెండవ హస్తం త్రిశూలం, మూడవ హస్తంలో పుష్పం, నాల్గవ హస్తంలో ఖడ్గం దర్శనమిస్తాయి. అదేవిధంగా స్వామివారికి సమాంతరంగా ఇరువైపులా లింగాకారంలో పరమశివుడు వెలసి ఉన్నాడు. కుడివైపు శివలింగాన్ని రామలింగేశ్వరస్వామి, ఎడమవైపు శివలింగం చంద్రమౌళేశ్వరస్వామి విరాజిల్లుతున్నారు. ఆలయ మండపంలో దక్షిణభాగంలో సప్తమాత్రికలు, వెంచేసి ఉన్నారు. ఆలయానికి దక్షినదిక్కున శ్రీభద్రకాళి అమ్మవారు స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చి పూజలు అందుకుంటున్నారు.



**జాతరకు ఏర్పాట్లు పూర్తి:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా భక్తులు కళ్యాణాన్ని శ్రద్ధగా వీక్షించే భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల దాహిర్తిని తీర్చేందుకు త్రాగునీరు నల్లాలను ఏర్పాటు చేశామన్నారు. జాతరకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కరోనా నిబందనలు పాటిస్తూ విజయవంతం చేయాలని కోరారు.





## జాతర అభివృద్ధి పనులు పటిష్టంగా ఉండాలి

### కలెక్టర్ కె.శశాంక



**కురవి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని కురవి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి చేపడుతున్న పనులు పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం మహాశివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలో పర్యటించి ఆలయ అభివృద్ధి పనులను సంబందిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. ఆలయం ప్రక్కనే ఉన్న కళ్యాణ మండపాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. మహిళలకు, చిన్నారులకు తొపులాటలు జరుగకుండా బారికెడ్లు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపిపి రవినాయక్, ఎంపిటిసి చిన్నంభాస్కర్, ఆలయ చైర్మన్ రామునాయక్, ఆర్డివో కొమురయ్య, ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, నూతక్కి నర్సింహరావు, సుబ్బారావు, తానేశ్వర్, నరేష్,సన్యాసయ్య,స్వామి,తహశీల్దారు ఇమ్మానుయెల్, డిఎస్పి రమణబాబు, సిఐ రవికుమార్, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## జీడబ్ల్యూఎంసి జేఏసీ డైరిని ఆవిష్కరించిన చీఫ్‌విప్, ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరి

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, కూడా చైర్మన్, బల్దియా కమీషనర్



**ప్రభాతవార్తపోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (జాయింట్ యాక్షన్ కమిటీ) జేఏసీ రూపొందించిన 2023 సంప్రదైరీ క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌లు గురువారం హనుమకొండ కలెక్టర్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ వరంగల్ నగరంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గత 25 సంవత్సరాల క్రితం తాను బల్దియా కమీషనర్‌గా పని చేసిన కాలంలో ఏర్పడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క 26వ సంవత్సరపు డైరీని తన చేతుల మీదుగా ఇక్కడ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, నగర కమీషనర్ ప్రావీణ్య, డిప్యూటి కమీషనర్లు, ఆనిసుర్, రహీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డితో పాటు జేఏసీ అధ్యక్షులు గౌరి శంకర్, జేఏసీ ముఖ్య నాయకులు గొల్కొండ శ్రీనివాస్, బొట్ల బిక్షపతి, ధర్మరావజు, రాజారపు భాస్కర్, బొట్ల రమేష్ పాల్గొన్నారు.

## భూకబ్జాచేసి సంపాదించిన కోట్ల రూపాయలతో బర్త్‌డే పార్టీలా

### అభివృద్ధి గాలికి వదిలేసి అక్రమార్జనతో కోట్ల సంపాదన
### బస్‌స్టాండ్, కలక్టరేట్ తూర్పు ప్రజలకు అందని ద్రాక్షేనా
### భూకబ్జాలతో సంపాదించి కోట్ల రూపాలతో బర్త్‌డే పార్టీలా
### కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు





**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 16:** వందల కోట్ల విలువ చేసే భూములను కబ్జాలు చేసి కోట్ల రూపాయలతో బర్త్‌డే పార్టీలు నిర్వహించడం వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకే చెల్లుతుందని కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. గురువారం ఎనిమిదవ రోజు నగరంలోని 21వ డివిజన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే లాబాలను వివరించారు. ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేతో పాటు కార్పోరేటర్లు అనుంగ అనుచరులు మోత్తం భూకబ్జాలకు పాల్పడి కోట్లకు పడగెత్తారని అన్నారు. అభివృద్ధి పేరుతో రాష్టంలో కెసిఆర్ కుటుంబం నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బర్త్‌డే పార్టీలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అభికార పార్టీ అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారని బెదిరంచి భయభ్రాంతులకు గురి చేసి తిరిగి అధికారంలోకి రావచ్చని రాష్టంలో కెసిఆర్ నియోజక వర్గల్లో ఎమ్మెల్యేలు చూస్తున్నారని అన్నారు. రాష్ట ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఎలా ఉన్నారో రాష్టం వచ్చాక కెసిఆర్ పాలనలో ఎలా ఉన్నారో గమనిస్తున్నారని ప్రభుత్వ ఉధ్యోగులు, కాంట్రాక్ట్ ఉధ్యోగులు కార్మికులు కర్షకులు వాణిజ్య వ్యాపార సబ్బండ వర్గాలు ఎవ్వరూ సతంతోషంగా లేరని అన్నారు. తెలంగాణలో సంతోషంగా పదవులతో సంపాదనతో ఒక కెసిఆర్ కుటుంబం, ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు మాత్రమే సంతోషంగా ఉన్నారని హెద్దేవ చేశారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కెసిఆర్‌ను గెలపించి తప్పు చేశామని భాదపడుతున్నారని ఇప్పుడు తప్పుచేసే పరిస్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో నిర్ధారణ చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూరతోట సదానందం, చిప్పవెంకటేశ్వర్లు, సిద్దం రాము, కుసుమ సతీష్, సయ్యద్ వసీం, దాసరి రాజేశ్, డివిజన్ అధ్యక్షుడు మారేడు నర్సయ్య, కొమ్మల సందీప్, ఖలీల్, బొట్ల సదానందం, స్వప్న మురళి, మంతెన సునీత, గిరిగిర పుష్ప, బౌరిశెట్టి శ్రీలత, షేర్ల కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లిఖార్జున ఆలయాన్ని సంధర్శించిన సిపి

**వేలేరు ప్రభాతవార్త ఫిభ్రవరి 16:** మండలంలోని మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ సంధర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా ఏర్పాట్లను పరిశీలించి భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, ధర్మాసాగర్ సిఐ ఒంటేరు రమేశ్, ఎస్సై కె.నవీన్ కుమార్, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాట్గొన్నారు.

